తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 334 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం మార్చి 12, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur







## నిరుద్యోగ యువతకు రూ.3 లక్షలు సాయం



**హైదరాబాద్,మార్చి11(తెలంగాణ తెలుగు):** వీరనారి ఐలమ్మ యూనివర్సిటీని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత భవనాలను రెన్నోవేషన్ చేస్తున్నామని అన్నారు. వివరాలు 2లో

# పునర్విభజనతో ఎపి, తెలంగాణలో 8 లోక్‌సభ సీట్లు గల్లంతు

- జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలకు నష్టం
- తెలుగు రాష్ట్రాలు 8 లోక్‌సభ సీట్లు కోల్పోతాయి: కాంగ్రెస్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,మార్చి11(తెలంగాణ తెలుగు):** పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మంగళవారం స్పందిస్తూ. కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు జరిపిన, మొత్తం సంతానోత్పత్తి రేట్లను తగ్గించిన రాష్ట్రాలను ఆ ప్రక్రియ 'శిక్షించడమే' అవుతుందని వ్యాఖ్యానించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్‌లో తొమ్మిది రాష్ట్రాల సంగతిని ప్రధానంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టిన పక్షంలో ఆ తొమ్మిది రాష్ట్రాలు ఒక్కొక్కటి ఒకటి నుంచి ఎనిమిది వరకు లోక్‌సభ సీట్లను నష్టపోవచ్చునని, కానీ ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు 11, 10 సీట్లను అధికంగా పొందగలవని ఆయన తెలిపారు. 'సీట్లు నష్టపోయే రాష్ట్రాలు తమిళనాడు (8), కేరళ (8), ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో (8), ఒడిశా (3), పశ్చిమ బెంగాల్ (4), కర్నాటక (2), హిమాచల్ ప్రదేశ్ (1), ఉత్తరాఖండ్ (1). కాగా, అస్సాం, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర ఏ సీటునూ నష్టపోవడం లేదా అధికంగా పొందడం జరగదు' అని ఆయన వివరించారు. 'లబ్ధి పొందే రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్ (11), బీహార్ (10), రాజస్థాన్ (6), మధ్య ప్రదేశ్ (4), ఝూర?ండ్ (1), హర్యానా (1), గుజరాత్ (1), ఢిల్లీ (1), చండీగఢ్ (1)' అని రమేష్ తెలియజేశారు. ఆయన తన వాదనకు సమర్ధనగా ఇద్దరు పండితులు వివరాలు 2లో

## నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం

- అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
- ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
- బీఆర్‌ఎస్‌ఎల్పీలో సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్,మార్చి11(తెలంగాణ తెలుగు):** బీఆర్‌ఎస్ అధినే త, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా.. మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్‌ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. వివరాలు 2లో

## నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

5కోట్ల నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు



**హైదరాబాద్,11(తెలంగాణ తెలుగు):** శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్ లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. అధికారులు వివరాలు 2లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

- రోబోలను రంగంలోకి దింపిన అధికారులు

**నాగర్‌కర్నూలు,మార్చి11(తెలంగాణ తెలుగు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ



ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని వివరాలు 2లో

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**ములుగు,మార్చి11(తెలంగాణ తెలుగు):** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన



పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ వివరాలు 2లో

## రెండునెలల్లో ట్రిపుల్ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి11(తెలంగాణ తెలుగు):** రీజినల్ రింగ్‌రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి – వివరాలు 2లో

## ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం




**హైదరాబాద్,11(తెలంగాణ తెలుగు):** భవిష్యత్‌లో సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి పేరు తీసుకురావడానికి ఈ శిక్షణ ఉపయోగపడు తుందని, గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేదని, ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఫీల్డ్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుం దని ఆయన అన్నారు. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ వివరాలు 2లో



## హామీలు అమలు కావని తెలంగాణ సిఎం అంగీకరించారు

- కర్ణాటక అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చర్చ

# నిరుద్యోగ యువతకు రూ.3 లక్షలు సాయం

(మొదటి పేజీ తరువాయి)

మూసీ ప్రక్షాలనలో భాగంగా యూనివర్సిటీ ప్రధాన ద్వారం సుందరీకరిస్తున్నామని, ప్రధాన ద్వారం సుందరీకరణకు రూ. 520 కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులను నిరుద్యోగ యువతకు కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని వెల్లడించారు. రూ. 6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభం కానుందని అన్నారు. ఎస్సి,ఎస్టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు%ఔ%స్వయం ఉపాధి కింద రూ.3 లక్షలు తగ్గకుండా ఆర్థిక సాయం అందుతుందని, ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 5 వరకు అప్లికేషన్ ప్రాసెస్ జరిపి, మే 31 లోగా సెలెక్షన్ ప్రాసెస్ పూర్తి చేస్తామని తెలియజేశారు. జూన్ 2 న సెలెక్ట్ అయన వారికి లెటర్స్ ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్,మార్చి11(తెలంగాణ తెలుగు):** ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

## శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

(మొదటి పేజీ తరువాయి)

రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రశీదులు ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు.

## లెక్చరర్లకు నేడు నియామకపత్రాలు

**- రవీంద్రభారతిలో అందించనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,11(తెలంగాణ తెలుగు):** జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి మార్చి 12న బుధవారం నియామక పత్రాలు ఇవ్వనున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు 1,292 మంది, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు 240 మందిని ఇటీవల టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. కొత్తగా నియమితులైన లెక్చరర్లకు విద్యా శాఖ విధానాలు, బోధన పద్ధతులపై శిక్షణ ఇచ్చి కాలేజీల్లో పోస్టింగులు ఇవ్వనున్నట్లు విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. కొత్త లెక్చరర్ల నియామకాలతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి – చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు‘

# పునర్విభజనతో ఎపి, తెలంగాణలో 8 లోక్‌సభ సీట్లు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

మిలన్ వైష్ణవ్, జేమీ హింట్సన్ 2001, 2011 జనాభా లెక్కల సేకరణ డేటాను ఉపయోగించి 2019 మార్చిలో చేసిన విశ్లేషణను ఉటంకించారు. 2026లో జనాభా అంచనాను ఉపయోగించినట్లయితే సీట్ల పంపిణీకి ఏమి జరుగుతుందో అది వెల్లడించింది. ‘సీట్లను నష్టపోయే రాష్ట్రాలు జాతీయ లక్ష్మమైన కుటుంబ నియంత్రణలో విజయం సాధించడం, మొత్తం సంతానోత్పత్తి రేట్లను తగ్గించడం కారణంగా ఆ ప్రభావానికి గురవుతాయి. అవి అందు కోసం శిక్షకు గురవుతాయి’ అని రమేష్ ‘ఎక్స్’లో పేర్కొన్నారు. లోక్‌సభ సీట్ల పునర్విభజన ప్రక్రియపై ‘రాజీలేని పోరు’ సాగించేందుకు తమిళనాడుతో చేతులు కలపాలని, సంయుక్త కార్యాచరణ కమిటీ (జెఎసి)లో భాగం కావాలని ఆహ్వానిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్ తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఒడిశా ముఖ్యమంత్రులకు గత శుక్రవారం లేఖ రాశారు. జెఎసి తొలి సమావేశాన్ని ఈ నెల 22న చెన్నైలో నిర్వహించాలని ఆయన ప్రతిపాదించారు. ‘ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక’ రూపకల్పనకు భాగస్వాములు కావలసిందిగా ఆ నేతలకు స్టాలిన్ విజ్ఞప్తి చేశారు.

# నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..‘ అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



**హైదరాబాద్,మార్చి11(తెలంగాణ తెలుగు):**బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

# కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. ‘ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి)

కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది. శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తు న్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# హామీలు అమలు కావని తెలంగాణ సిఎం అంగీకరించారు

- కర్ణాటక అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చర్చ

**హైదరాబాద్,మార్చి11(తెలంగాణ తెలుగు):**గ్యారెంటీల అమలుకు నిధులు సమకూర్చడం ఎంత సవాలో ముఖ్యమంత్రి అయ్యాకే తెలిసొచ్చిందని మీ పార్టీకి చెందిన నేత, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని కర్ణాటక బిజెపినేత ఆర్.అశోక్ తెలిపారు. కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా విపక్ష నేత ఆర్. అశోక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రూ. 18 వేల కోట్లు పెన్షన్లు, వేతనాలకు చెల్లిస్తూ, గ్యారెంటీల వ్యయాన్ని మోయటం భారమేనని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి అంగీకరించారని వ్యాఖ్యానించారు.కర్ణాటక ప్రభుత్వం తమ ఐదు గ్యారెంటీల అమలు కోసం సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి వారికి కేబినెట్ హోదాను కల్పించింది. దీనిపై కర్ణాటక అసెంబ్లీలో బిజెపి విమర్శలు గుప్పించింది. ప్రభుత్వ పథకాల అమలుకు స్థానిక ఎంఎల్‌ఎలను నియమించకుండా, కాంగ్రెస్ పార్టీ సభ్యుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందని బిజెపి సభ్యుడు కృష్ణప్ప ఆరోపించారు. ఈ నేపథ్యంలో విపక్ష నేత ఆర్. అశోక్ స్పందిస్తూ తెలంగాణ గ్యారెంటీలపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. గ్యారెంటీలపై జాతీయస్థాయిలో చర్చ అవసరమని ఇటీవల ఓ మీడియా కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారని గుర్తు చేశారు. గ్యారెంటీల అమలు కష్టమని రేవంత్ రెడ్డి చెబుతుంటే, రాష్ట్రంలోని (కర్ణాటక) మీ కార్యకర్తల కోసం గ్యారెంటీ అమలు పేరిట అయిదేళ్లలో రూ. 50 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమయ్యారని మండిప డ్డారు. మరో బిజెపి సభ్యుడు సతీశ్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు పార్టీ సభ్యులను నియమించి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.



# ఆ పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)




కంటిన్యూ చేయాలని ఆయన తెలిపారు.రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన ఏఎంవిఐ (అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్) శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు , డిప్యూటీ డైరెక్టర్ నర్మదాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలని, ఫిట్‌నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నామా లేదా అనే విధంగా పని చేయవద్దన్నారు.**నెల రోజుల్లో ‘వాహన్’ ప్రారంభం: కమిషనర్, సురేంద్ర మోహన్** రవాణా శాఖ కమిషనర్, సురేంద్ర మోహన్ మాట్లాడుతూ ఏఎంవిఐలకు ట్రైనింగ్ లో స్కిల్స్ డెవలప్ మెంట్, క్రమశిక్షణ తదితర వాటిపై శిక్షణ ఇస్తామన్నారు. ట్రాన్స్‌ఫోర్ట్ డిపార్ట్‌మెంట్ 65 ఆన్‌లైన్ సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఐసి పోర్టల్ ద్వారా సారథి డేటాను అప్‌లోడ్ చేశామని, 10 రోజుల్లో సికింద్రాబాద్ ఆర్టీఓ కార్యాలయంలో ప్రారంభించుకుంటామని ఆయన తెలిపారు.నెల రోజుల్లో ‘వాహన్’ కూడా ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ప్రమాదాల్లో మరణాలు తగ్గించడానికి రవాణా శాఖ అవగాహన కల్పిస్తుందన్నారు. 2024 లో 26 వేల ప్రమాదాలు తెలంగాణలో జరిగితే 7 వేల మంది మృత్యువాత పడ్డారని ఆయన తెలిపారు. ఉమెన్ అండ్ చిల్డ్రన్ రక్షణ కొరకు రవాణా శాఖ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ పెట్టడం జరిగిందని, ఈ వ్యవస్థ త్వరలోనే ప్రారంభం కానుందన్నారు.




## శ్రీ చైతన్య కాలేజీల్లో కొనసాగుతోన్న ఐటీ దాడులు

శ్రీ చైతన్య కాలేజీల్లో మంగళవారం కూడా ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కాలేజీల్లో ఫీజులను ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లోని కాలేజీల్లో కూడా తనిఖీలు చేపట్టారు. మాదాపూర్‌లోని హెడ్ ఆఫీస్‌లో నిర్వహించిన తనిఖీల్లో రూ.కోటి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం....

## అద్దంకి దయాకర్ కలిసిన మన్నెపల్లి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించిన అద్దంకి దయాకర్ ని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నేపల్లి సాంబశివరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి కష్టపడిన వ్యక్తి అద్దంకి దయాకర్ అన్నారు ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు కలిసిన వారిలోమన్నేపల్లి సాంబశివరావు, ఇస్మాయిల్, కిషోర్ , ఇనగంటి సాంబశివరావు, పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని పర్వత ఆంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణ పరిధిలోని ఆరో వార్డ్ శ్రీకృష్ణ నగర్ కాలనీ లోని సంజీవిని పర్వత ఆంజనేయస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆలయంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి. కాలనీలోని మహిళ 108 కళాశాలతో ఊరేగింపుగా హనుమాన్ మందిరం చేరుకొని 108 కళాశాలతో అభిషేకం హనుమాన్ విగ్రహానికి చేయడం జరిగింది. హనుమాన్ చాలీసా పారాయణం, చందనం పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు.

## ఎనుముల తిరుపతిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేత కోన సత్యం గౌడ్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఏనుముల తిరుపతి రెడ్డిని ఆయన నివాసంలో శేర్లింగంపల్లి లోని హైదర్ నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. సత్యం గౌడ్ తో పాటు హైదర్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు తిరుపతిరెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.



## మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: జగదీశ్వర్ గౌడ్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని జైన్ అపార్ట్మెంట్ మరియు మై స్కేప్ అపార్ట్మెంట్ నందు స్థానికంగా నెలకొన్న సమస్యలను జి.హేచ్.ఎం.సి ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్మాదాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలిపారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్/శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని జైన్ అపార్ట్మెంట్ మరియు మై స్కేప్ అపార్ట్మెంట్ నందు స్థానికంగా నెలకొన్న సమస్యలను జి.హేచ్.ఎం.సి ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు డీ.ఈ,ఏ.ఈ ట్రాఫిక్ సిబ్బంది/కాలనీ సభ్యులతో కలిసి పర్యటించారు,చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు పరిశీలించారు మరియు కాలనీలో నూతనంగా నిర్మించాల్సిన సీసీ రోడ్డు పనులను స్థానికులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా జడ్పీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం, ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్పీ సీఈఓ జానకి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో సీఈఓ మాట్లాడుతూ . మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారూ మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సీఈఓ జానకి రెడ్డి తెలిపారు. మహిళా ఉద్యోగులకు సన్మానం చేసి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు. యస్.సూర్యకాంత్ సెక్రటరీ: యం. రఘు ఆర్.స్వప్న(ఉ.ము.కా.ని.అధికారి) జిల్లా ప్రజా పరిషత్, సంగారెడ్డి వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన నీటితో దుర్గం చెరువు కళకళలాడాలి: బల్దియా కమీషనర్ ఇలం భర్తీ....



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి ఐటి జోన్లో అత్యంత కీలకమైన దుర్గం చెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడేలా తీర్చిదిద్దాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. చెరువులోకి చేరే మురుగునీటికి పూర్తిగా చెక్ పెట్టి, వర్షపు నీరు వచ్చేలా పూర్తిస్థాయి వ్యవస్థను అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,జలమండలి ,ఎస్ ఎన్డిపి విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు .ఈ సందర్భంగా జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు .ఎస్ ఎన్ డి పి ఆధ్వర్యంలో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పురోగతిని ఆయన పరిశీలించారు .అనంతరం బల్దియా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ మురుగనీటిని దారి మళ్లించేలా పటిష్టమైన డ్రైనేజీల నిర్మాణానికి సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. భవిష్యత్తులోనూ మురుగునీటి పరిమాణాన్ని తట్టుకునేలా తగినంత మోతాదులో పైపుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు .వర్షపు నీరు స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ ద్వారా చెరువులోకి చేరేలా పటిష్టమైన నాన్యమైన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు .దుర్గం చెరువు లో పరిశుభ్రమైన జలాలు నింపి ఆహ్లాదకరమైన పరిసరాలను నగర ప్రజానీకానికి అందించేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని కమీషనర్ తెలిపారు .పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులను బల్దియా కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు.

## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చి 11:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్ద శంకరంపేట శాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు తపస్ లో చేరారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం మాట్లాడుతూ జాతీయ భావాజాలం తో పనిచేస్తున్న సంఘం తపస్ అని,రాష్ట్రంలో విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల పై మొదటగా స్పందించే ఏకైక సంఘం తపస్ అని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడుతూ,సమస్యల సాధనలో రాజీలేని పోరాటం చేస్తున్న తపస్ పై నమ్మకంతో ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గారిని గెలిపించారు అన్నారు.మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని పలువురు ఇతర ఉపాధ్యాయ సంఘాల సీనియర్ నాయకులు తపస్ లో చేరడం జరిగింది.వారికి తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం సభ్యత్వం అందజేసి తపస్ లోకి సాధారంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా తపస్ అవతరించిందని, మూడు ఎమ్మెల్సీలలో రెండు ఎమ్మెల్సీలు తపస్ గెలిచిందని, ఉద్యోగ,ఉపాధ్యాయుల గొంతుకగా తపస్ పనిచేస్తుందని, జీ ఓ 317 విషయంలో తపస్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిందని,మల్టీ జోన్ వ్యవస్థ రద్దు కోసం తపస్ పనిచేస్తుందని,సేవా నిబంధనలు సాధిస్తామని, సిపిఎస్ రద్దు గురించి, పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని,పెండింగ్ డీఏ లు విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు సునార్ రమేష్, తపస్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుజ్జరి రవి, కాన్షిరాం జాదవ్, తపస్ అల్లాదుర్గ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గురుచరన్ ,శ్రీనివాస్ ,సత్య కుమార్, గోపాల్, బేతయ్య,ప్రవీణ్ కుమార్,సుధీర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేట లో ఈరోజు నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్,గారితో విద్యార్థులు ముఖాముఖి కార్యక్రమాన్ని కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జనరేషన్ జెడ్ అనగా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్ సోషల్ మీడియా, వంటి సాంకేతిక పరిజ్ఞానం తెలిసి,సామాజిక స్పృహ కలిగిన ,తెలివైన యువత తో కూడిన ఈ జనరేషన్ జెడ్ వారు రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ గారిని వివిధ ప్రశ్నలు అనగా బాల్యం నుండి రాజకీయ జీవితం, వారి వైవాహిక జీవితం, మొదలగు ప్రశ్నలు వారిని అడగటం వారు చాలా ఓపికగా విద్యార్థులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానము ఇవ్వటం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి మాట్లాడుతూ ఇంగ్లీషు తెలుగు సబ్జెక్టుల లో ఇంటర్వ్యూ స్కిల్స్ ఎట్లా పెంపొందించుకోవాలి అనేదానిపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం, ఇంటర్వ్యూలో ప్రశ్నలు ఎట్లా అడగాలి అనే స్కిల్ పై వివిధ రకాలుగా తర్ఫీది ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చివరగా నిర్మల జగ్గారెడ్డి గారిని తమ ఇంటర్వ్యూ స్కిల్ ద్వారా అనేక అనేక ప్రశ్నలు వారిని అడగడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతమైనందుకు సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ జి రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, సదాశివపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుమార్ , వైస్ చైర్మన్ కంది కృష్ణ టౌన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ఎక్స్ చైర్మన్ కౌన్సిలర్ జి రవి విశ్వనాథం సుభాష్ నాగరాజు మొదలుగా వారు పాల్గొన్నారు కళాశాల సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు మురలీకృష్ణ శకుంతల సర్వయ్య విద్యార్థి విద్యను పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలో ముఖ్యమంత్రి సహాయ నిధి: పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా మారిందని పీఏసీ చైర్మన్ అర్రికెటర్ గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా లబ్ధిదారులకు మంజూరైన ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంగళవారం బాధిత కుటుంబాలకి ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అనిప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని చెప్పారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి, కాశినాథ్ యాదవ్, తిరుపతి, ఉమాదేవి, మరియు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఇంకా బి.ఆర్.ఎస్. కి రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మూర?త్వం, రాజకీయ భ్రమనే... టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జారీ అయినా టి డి ఆర్ బాండ్ల మీద పూర్తి స్థాయిలో విచారణ జరపాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు.గాంధీ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు మాట్లాడారు. అనేక పత్రికల్లో వచ్చిన వార్తలు చూసామనీ కేటిఆర్ మాట్లడుతూ మా నాన్న కెసిఆర్ కి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ఎవ్వరు కూడా ఆవగింజ అంత కూడా పనికిరారని, మా నాన్న కెసిఆర్ స్థాయి వేరని కేటిఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీ కి వస్తే కాంగ్రెస్ వాళ్ళు అనేక మాటలు మాట్లాడుతున్నారని, ఆ మాటలు వినలేకే రాలేక పోతున్న అని కెసిఆర్ అంటున్నారని అన్నారు. కెసిఆర్ స్థాయి వేరు, కెసిఆర్ లాగా 60 వేల పుస్తకాలు చదివిన వారు ఎవ్వరూలేరనీ అధికారంలో ఉంటే అధికారం వెలగబెడదాం, అధికారం లేకపోతే ప్రజలకు దూరంగా ఉండటం కెసిఆర్ నైజం అన్నారు. అధికారంలో ఉన్నపుడు ఆచిత పక్షపాతం అన్నదమ్ములకు, కూతురికి, కొడుకుకి, అల్లుడుకి, సామజిక వర్గంలోని అందరికి పదువులు ఇవ్వడం ఇలాంటి చర్యలు ఎవ్వరు చేయలేదనీ కెసిఆర్ చేసి చూపారని ధ్వజమెత్తారు. కెసిఆర్ కి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పోటీయే లేదనీ ఎందుకంటే ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఏనాడూ ప్రజల సమస్యలు మీద పోరాటం వీడని వ్యక్తి ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకుని ఫామ్ హౌస్ లో ఉండి ఇవాళ బయటకు వస్త అంటుండు మీ హయాంలో విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం పడుతుందని ఎద్దేవాచేశారు. ఏడాది పాటు కనిపించని కేసీఆర్ ఏమొకం పెట్టుకొని బయటకు వస్తడో తెలుస్తదనీ భారతీయ జనతా పార్టీ ముసుగులో బారాస పేరు పెట్టుకుని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్తో వస్తే ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో చూద్దాం అని అన్నారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మూర?త్వం, రాజకీయ భ్రమనే అన్నారు. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసి భారతీయ జనతా పార్టీ ముసుగులో భారత రాష్ట్ర సమితి అని పెట్టుకున్నారనీ పార్టీని భరించడానికి తెలంగాణ ప్రజలు ఎవ్వరు సిద్ధంగా లేరని సత్యం శ్రీరంగం విమర్శించారు.

## మహిళలపై హింసను నిలువరిద్దాం వారిని ఎదగనిద్దాం ప్రోత్సహిద్దాం హక్కులను కాపాడుదాం రక్షణగా నిలబడుదాం... టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం.

- మహిళలు మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యాంగా ఉండడం ద్వారా కోరుకున్న రంగంలో అభివృద్ధి సాధించవచ్చు: కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టి వారిని ఎదగనిద్దాం ప్రోత్సహిద్దాం అని హక్కులను కాపాడుతూ రక్షణగా నిలబడుదాం అని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగంలు పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుందని చెప్పిన కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ బహుకృత రూపిణి స్త్రీ బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆర్యోగనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చెల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, . బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, %ూవీజ% డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన పట్లోళ్ల సచంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 11:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో మంగళవారం రోజున నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామ పంచాయతీ చింతల మల్లేశం గారి 18.500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్రహ్మానంద్ రెడ్డి మాజీ సర్పంచ్. విష్ణువర్ధన్ రెడ్డి. రాంకిషన్. హన్మన్న ,తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ నేతృత్వంలో ఎంఆర్ఎఫ్ యాజమాన్యం ట్రైనీ కార్మికుల మధ్య చర్చలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ట్రెయిని కార్మికులకు కాంట్రాక్టు కార్మికులుగా తీసుకోవడానికి అంగీకరించిన యాజమాన్యం. గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ డబ్బులు చెల్లించాలి ... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుజిల్లాలోని సదాశివపేట లోగల ఎంఆర్ఎఫ్ కంపెనీ యాజమాన్యం కంపెనీలో పనిచేస్తుంది ట్రెయిని కార్మికుల మధ్య తలెత్తిన వివాదం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జోక్యంతో జరిగిన చర్చల్లో ఒక కొలిక్కి వచ్చాయి . జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తన కార్యాలయంలో ఎంఆర్ఎఫ్ ట్రెయిని కార్మికులు, కంపెనీ యజమాన్యంతో నిన్న సోమవారం సాయంత్రం చర్చలు జరిపారు. ట్రైనీ కార్మికుల తమ ఇష్టా పూర్వకంగా కంపెనీలో పనిచేయదలుచుకుంటే వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా తీసుకోవడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది. సమాన పనికి సమాన వేతనం చట్టం ప్రకారం ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. వారి పనితీరు అర్హతలను బట్టి వారికి వేతనం రూపం 18 వేల నుండి రూ.24 వేల వరకు ఇవ్వడానికి కంపెనీ యజమాన్యం అంగీకరించింది. కాంట్రాక్టు కార్మికులుగా 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన ట్రైనీ కార్మికులకు గతంలో యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ డబ్బులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాలు యాజమాన్యం జారి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక కమీషనర్ రవీంధర్ రెడ్డి , కార్మిక సంఘం ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు

## గాంధీనగర్ శివాలయం దగ్గర కూకట్పల్లికి చెందిన బిజెపి నేతలను అరెస్టు చేసిన పోలీసులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఓవర్గం వారు హిందూ దేవుళ్ళ పై దాడి చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఘటనకు నిరసనగా గాంధీనగర్ శివాలయం దగ్గర ధర్నా చేస్తున్న కూకట్పల్లికి చెందిన బిజెపి, హిందూ వాహిని, బజరంగ్ దళ్ సభ్యులను పోలీసులు మంగళవారం అరెస్టు చేసి కూకట్పల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. కుత్బుల్లాపూర్ లోని రంగారెడ్డి నగర్ డివిజన్ గల గాంధీ నగర్ శివాలయంలో ఓవర్గానికి చెందిన ఇద్దరు యువకులు దొంగతనం నేప%శీ%తో గుళ్లో ఆభరణాలను దొంగలించడమే కాకుండా శివుడి లింగంపై చెప్పులతో ఎక్కి తొక్కడం వంటి చర్యలతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి. సోషల్ మీడియా ద్వారా విషయాన్ని తెలుసుకున్న కూకట్పల్లికి చెందిన బిజెపి అనుబంధ సంస్థల వారు మంగళవారం గాంధీనగర్ వద్ద గల శివాలయంలో ధర్నాకు దిగారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ నిందితులను అరెస్టు చేశామని ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు కానీ నిందితుల పేర్లు చెప్పడానికి ఎందుకు వెనకంజ వేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో గుళ్ళు గోపురాలపై ఒక వర్గం వారు పదేపదే దాడులు చేస్తున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ మెతక వైఖరి కారణంగా ఓ వర్గం వారు రెచ్చిపోతున్నారని, హిందువులపై దాడులను జరగకుండా చూడాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల సతీష్, చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, జయశంకర్ గౌడ్, చందు, రంగంపేట సతీష్, జస్వంత్ ,నరేష్ చిన్న, శ్యామ్ కిరణ్, శ్రీనాథ్, నగేష్, షణ్ముఖ్, మధు గౌడ్, శ్యామ్ , రాము, లడ్డు ప్రతాప్, జీవన్, ధీరజ్, పులి రాజు, లాన, అరుణ్, ఈశ్వర్ రెడ్డి, రామ్ పటేల్, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు

## ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా ఫణీంద్ర కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా కూకట్పల్లి ప్రాంతానికి చెందిన చెందిన ఫణీంద్ర కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన సీనియర్ నేతలకు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి తెలియజేశారు. ఎంతో బాధ్యత గల పదవి కాబట్టి బాధ్యతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు.అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఫణింద్ర కుమార్ కోకిలిగడ్డ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత నాకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షుని కలిసిన వారిలో కే బి హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పోచమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలు





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ మార్చ్ 11 :** పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించడంతోపాటు సామూహిక కుంకుమార్చనలు చేశారు.అధిక సంఖ్యలో మహిళలు భక్తులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు. ప్రియాంక కాలనీవాసులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా వివేకానంద నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం...

- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి వివేకానంద నగర్లో గల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి కళ్యాణము మంగళవారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కి చెందిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం నాడు క్యాంపు కార్యాలయం లో కూకట్ పల్లి ఎమ్మేల్యే మాధవరం కృష్ణా రావు అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ కు చెందిన జె. కల్పనకు సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఒక లక్ష పదివేల రూపాయలకు సంబంధించిన చెక్కును అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 11:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహం లో మంగళవారం రోజున నారాయణఖేడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్ప రేగడి తాండ కు చెందిన రాజు గారికి 24.000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయినా చెక్కును నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి అందించిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితోపాటు నగేష్ రెడ్డి,రాంశెట్టి,తదితరులు పాల్గొన్నారు

## నూతన నాగార్జున డైరీని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున నూతన నాగార్జున డైరీ ని ప్రారంభించిన గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఇట్టి డైరీ ప్రారంభోత్సవం తరువాత డైరీ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రేణుక ఎల్లమ్మ, మహంకాళి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ లో గల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మహంకాళి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేకపూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాంచందర్ ముదిరాజు, నాయకులు మోహన్ ముదిరాజ్, గంగాధర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మహేందర్, తిమ్మరాజు మరియు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా టి యు డబ్ల్యూ జే ఐజేయు అధ్యక్షునిగా ఎండి సలీం పాషా ఏకగ్రీవం



**తెలుగు వెలుగు మార్చి 11:** మంగళవారం శంకర్పల్లి మండలంలోని ప్రగతి రిసార్ట్స్ లో టి యు డబ్ల్యూ జే , ఐజేయు జిల్లా మహాసభలో ఎండి సలీం పాషా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు, మాట్లాడుతూ జిల్లాలోని రిపోర్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, తనను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు ఎన్నుకున్నందుకు టి యు డబ్ల్యూ ఐ జె యూ నాయకులకు, తోటి రిపోర్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### - పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





**తెలంగాణ తెలుగు తెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** మియాపూర్ డివిజన్ పరిధిలో బి కె ఎనక్లేవ్ కాలనీ లో గల శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం17 వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , మియాపూర్ డివిజన్ బికె ఎనక్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి టెంపుల్ కమిటీ సభ్యులు సాయికృష్ణన్, తిరుపతి నాయుడు,స్వామి నాయుడు వెంకటేశ్వర్లు, సదానందము, మనోహర్ సింగ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కాలానికి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా పరిధిలో వున్న ల్యాబ్ టెక్నీషియన్-1, ఆడియో మెట్రిషియన్- 2 పోస్టులను కాంట్రాక్టు (ఒప్పంద) పద్ధతిన,డైరెక్టర్ అఫ్ సెకండరీ హెల్త్ ఆసుపత్రులలో ఖాళీగా బయో స్టాటిస్టిషన్ -1, థియేటర్ అసిస్టెంట్ -1 జనరల్ డ్యూటీ అటెండెంట్- 22, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ - 3 పోస్టులను అవుట్ సోర్సింగ్ (పొరుగు సేవలు) ప్రాతిపాదికన ఒక సంవత్సరం కాలానికి భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారి చేయడం జరిగిందని జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డా ఎన్ పి పద్మశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేయుటకు అభ్యర్థులు తమ దరఖాస్తులను eastgodavari.nic.in వెబ్ సైట్ లో పొందగలరని, పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 13 ఉదయం 10.30 నుండి 21 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి వారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొవ్వూరు (ప్రభుత్వ ఆసుపత్రి క్యాంపస్) నందు అందజేయాలని సూచించారు.

# ఇది సనాతన ధర్మంపై దాడి: మాధవరం కాంతారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపై, హిందువులపై, సనాతన ధర్మంపై దాడులు ఎక్కువైయ్యాయని కూకట్పల్లి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మాధవరం కాంతారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడిమెట్ల పరిధిలోని గాంధీ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి కలంకరించిన ఆభరణాలను దోచుకెళ్ళారు. దుశ్చర్యకు సంబంధించి సంఘటన స్థలానికి చేరుకున్న పలు హిందూ సంఘాల నాయకులను అరెస్టు చేసి కూకట్పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హిందూ సంఘాల నాయకుల అరెస్టును భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తీవ్రంగా ఖండించారు. ఆలయంలోకి చెప్పులతో ప్రవేశించడం హిందూ మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నమేనని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపై, హిందువులపై, సనాతన ధర్మంపై దాడులు ఎక్కువైయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు, దొంగలను పెట్టుకోవాల్సిన పోలీసులు హిందు సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే హిందూ నాయకులను విడుదల చేసి దుండగులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సనాతన ధర్మంపై జరుగుతున్న ఈ దాడులను హిందులందరూ ఛత్రపతి శివాజీ, శంభాజీ మహారాజు స్ఫూర్తితో ఖండించాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు.


# విద్యార్థి ఉద్యమ నేత నేటి కలం యోధుల నేతగా....

- టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎండి సలీమ్ పాషా.
- ప్రగతి రిసార్ట్స్‌లో జరిగిన జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక.



**తెలుగు వెలుగు మార్చి 11శంకర్పల్లి :** శంకర్ పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామ శివారులో గల ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభ హాజరైన మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ,శ్రీకాంత్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి సలీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంకర్ పల్లి మండలం పొద్ద టూర్ గ్రామ పరిధిలో గల ప్రగతి రిసార్ట్స్ లో టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభలు అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎండి సలీమ్ పాషా ఎన్నికయ్యారు.2000 సంవత్సరం నుండి వార్త,నమస్తే తెలంగాణ,సూర్యపత్రికలలో రిపోర్టర్ గా పనిచేసి ప్రస్తుతం మన తెలంగాణ పత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు.యూనియన్ లో రాష్ట్ర,జాతీయ కౌన్సిల్ సభ్యునిగా,సోషల్ మీడియా ప్రచార కమిటీ సభ్యునిగా పనిచేశారు.ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీకాం,బీసీజే,ఎల్ ఎల్ బి,ఎల్ఎల్ఎం,కాకతీయ యూనివర్సిటీ నుండి ఎంసిజే పూర్తి చేసిన సలీమ్ పాషా విద్యార్థి ఉద్యమ నేతగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. వైజ్ మెన్ లాంటి స్వచ్ఛంద సంస్థలలో సైతం సెంట్రల్ ఇండియా రీజన్ లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉండటంతో సలీమ్ ను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.**జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తా.....సలీమ్ పాషా..** తనను రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్,ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ,ప్రధాన కార్యదర్శి రాం నారాయణ ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికవ్వటానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.**అభినందనల వెల్లువ..** జిల్లా యూనియన్ నూతన అధ్యక్షుడిగా సలీమ్ పాషా ఎన్నిక పట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాల ప్రెస్ క్లబ్ ల తరుపున శు భాకాంక్షలు తెలిపారు. ఎల్ బి నగర్,మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్,కల్వకుర్తి నియోజకవర్గాల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సురేందర్,జిలానీలు, రాజశేఖర్,శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, పర్వేద రవి, సంజీవ, రాజు,అయినపురం రవీ, శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీనగర్ శివాలయంలో దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పరిధిలోని గాంధీనగర్ లో గల శివాలయంలో ఓవర్గం వారు దుశ్చర్యకు పాల్పడి మనోభావాలు దెబ్బతీసినందుకు నిందితులను కఠినంగా శిక్షించాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్ శివాలయంలో కొందరు గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడుతూ అక్కడ చేసినటువంటి దుశ్చర్యకు వ్యతిరేకంగా వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించలని శాంతియుతంగా హిందూ సంఘాలు మరియు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలుపడానికి వెళ్తే వారిని నిర్మానుషంగా అరెస్టు చేసి కూకట్ పల్లీ పోలీస్ స్టేషన్ కి తరలించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హిందూ బంధువులను, భాజపా నాయకులను, కార్యకర్తలను పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరువృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తూ, లేదంటే అందరం కలిసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.

## జిల్లాలో లేఔట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి స్థాయి ఫీజు చెల్లించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రెవిన్యూ అధికారులు ,మునిసిపల్ అధికారులు .పంచాయతీ రాజ్ అధికారులతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ రోజు (మంగళవారం ) అన్ని మున్సిపాలిటీ ల పరిధిలో 76 మంది, రురల్ ఏరియాలో 116 ఎల్ఆర్ఎస్, ఈ పేమెంట్ జరిగాయని తెలిపారు . ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ, వెంటదివెంట ల్యాండ్ రెగ్యులరైజెషన్ కు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. దరఖాస్తుదారులు ఫీజు చెల్లించి ప్లాట్లను క్రమబద్దీకరించుకునేందుకు స్వతహాగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రతి మండలకార్యాలయాలలో ఒకే హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని అన్నారు . కార్యాలయాలకు వచ్చి ఈ పేమెంట్ చేసేవారికి సహాయకచర్యలు అందించాలని అన్నారు . ఈ నెల (మార్చి) 31 లోపు పూర్తి స్థాయి ఎల్.ఆర్.ఎస్ ఫీజుతో పాటు ప్రో-రాటా ఓపెన్ స్పేస్ చార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రిబేటు వర్తింపజేస్తోందని ప్రచారం చేయాలని అన్నారు . దరఖాస్తుదారుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు . జన సంచార కూడళ్లలో క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) బ్యానర్స్ ఏర్పాటు చేసి ప్రచారం చేయాలన్నారు . ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పించిన రిబేటు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 25 శాతం రాయితీ పొందుతారని ప్రచారం చేయాలన్నారు . ఈ టెలీకాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఆర్ డి ఓ లు ,మునిసిపల్ కమిషనర్లు ,పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు .

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 1,20,000/- ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ బాధిత కుటుంబాలకి అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఈ సందర్బంగా తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అరికపొడి గాంధీ అన్నారు.1.కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ కి చెందిన వెంకట శివ రెడ్డి కి వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిది సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయలు2.వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీ కి చెందిన పివి శ్రీధర్ కి వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిది సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయలు మొత్తం 1,20,000/- ఒక లక్ష ఇరవై వేల రూపాయలుగా మంజూరి అయినవి పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన గౌరవ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి, కాశినాథ్ యాదవ్, తిరుపతి, ఉమాదేవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# థాంక్యూ రాజన్న... మీ మేలు మరువలేనిది...

### - ప్రైవేట్ కోచింగ్ సెంటర్ భారీనపడ్డ విద్యార్థులకు తిరిగి డబ్బులు ఇప్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎవియేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ఓ ప్రైవేట్ కోచింగ్ సెంటర్ ను నమ్మి లక్షలాది రూపాయలు ముట్టజెప్పి మోసపోయిన నిరుద్యోగులకు సంస్థ నుండి డబ్బులు తిరిగి ఇప్పించడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును నిరుద్యోగులు కొనియాడారు. థాంక్యూ రాజన్న మీ మేలు మరువలేనిది అంటూ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని కొందరు గ్రామీణ ప్రాంతా నిరుద్యోగులు విద్యార్థులు గత నెల ఫిబ్రవరి 22'వ తారీఖున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆశ్రయించగా విద్యార్థుల దగ్గర నుంచి వివరాలు తెలుసుకుని సదరు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ యజమానిని పిలిచి డబ్బులు తీసుకొని అవకాశాలు కల్పించకపోగా వారిని మోసం చేసినందుకు విద్యార్థులకు క్షమాపణ చెప్పి వారి దగ్గర నుంచి తీసుకున్నటువంటి డబ్బులను తిరిగి ఇచ్చేయాలని హెచ్చరించారు. దీంతో సదరు యజమాని 50% డబ్బులు తిరిగి ఇవ్వడానికి అంగీకరించి మంగళవారం నాడు విద్యార్థులకు చెల్లించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులందరూ చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిర పడదామని ఎంతో ఆశతో అప్పు చేసుకొని మరి ఫీజులు కడితే, తెలియని ప్రాంతంలో మోసపోయామని గ్రహించి బాధపడుతున్న సమయంలో పెద్దన్న లాగా మా సమస్యపై స్పందించి మాకు న్యాయం చేసినందుకు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ఆయన నివాసంలో కలిసి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశామని చెప్పారు. రాజేశ్వరరావు చేసినటువంటి సహాయానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించి తిరుగు ప్రయాణానికి సహకరించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.

# శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లకు లైసెన్స్‌లు ఇప్పించాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మహిళా డ్రైవర్లకు ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా కార్ల కొనుగోలుకు రాయితీ రుణాలు ఇవ్వాలి. మహిళ డ్రైవర్లు కొనుగోలు చేసిన కార్లు కార్పొరేట్ కంపెనీలలో అద్దెకు ఏర్పాటు చేయించాలి. నమో డ్రోన్లను వ్యవసాయ కార్యక్రమాలకు వినియోగించాలి. ఇంద్ర మహిళ నిర్మాణానికి స్వయం సహాయక సంఘాలతో సిమెంట్ ఇటుకల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలి. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన 33 మంది మహిళా డ్రైవర్లకు వెంటనే ఆర్టిఏ ద్వారా డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లకు ఆర్టిఏ ద్వారా లైసెన్స్ లుప్పించడంతోపాటు ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలతో కార్లు కొనుగోలు చేసేలా చూడాలని కొనుగోలు చేసిన కార్లను కార్పొరేట్ కంపెనీలలో అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసి మహిళా డ్రైవర్లకు స్థిర ఆదాయం ప్రతి నెల వచ్చేలా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం సిమెంట్ ఇటుకల తయారీ, నిర్మించడానికి శిక్షణ పొందిన 115 మంది మహిళలతో 50 మందికి మౌలిక వసతుల కల్పన కోసం సిమెంట్ ఇటుకల తయారీ మిషన్లు, ఇతర సామాగ్రిని సమకూర్చుకొని ఇటుకల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసి గృహ నిర్మాణ శాఖ పిడితో అనుష అందానం చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చేపడుతున్న క్యాంటీన్ల నిర్వహణపై ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్ష జరిపారు జిల్లా మహిళా సమాఖ్య ద్వారా చేపడుతున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంకులు మార్చి 31 లోగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య కమర్షియల్ కాంప్లెక్స్ లో షాపుల అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ డిడిఐ లకు వ్యవసాయ సంబంధిత కార్యక్రమాల అమలుకు 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చే కార్యక్రమం మార్చి 18వ తేదీ లోగా 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు డిఆర్డిఏ అదనపు పీడీలు జంగారెడ్డి , మెప్మా పీడీ బాలరాజ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల అధికారులు పీడీ హౌసింగ్ రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కును అందజేసిన బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ






**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి మార్చ్ 11 బంట్వారం** :శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వికారాబాద్ బ్రాంచ్ జీవిత బీమా చెక్కును మంగలి అనురాధకు పంపిణీ చేశారు. గ్రామం దోర్నాల్ మండలం దారూర్ జిల్లా వికారాబాద్, దోర్నాల్ గ్రామానికి చెందిన మంగలి నర్సిములు అనే వ్యక్తి వొద్దా 22,000 ప్రీమియంను సేల్స్ ఆఫీసర్ మంగలి అనురాధ, డెవలప్మెంట్ ఆఫీసర్ గోపాల్ చారి , బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ వినయ్ కుమార్ రెడ్డి ఏ ఐ పి పాలసీని కట్టించడం జరిగింది. ఈ పాలసీ రెండు సంవత్సరాల క్రితం పాలసీ తీసుకోవడం జరిగింది. గత సంవత్సరం నవంబర్ మాసంలో గుండెపోటుతో మరణించాడు అందుకుగాను మంగలి అనురాధకు 3,99761/మూడు లక్షల,తొంబై తోమిది వేయిల,ఏడు వందల అరువై ఒక్కటి రూపాయల చెక్కు ను బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ తో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్ వికారాబాద్ డివిజన్ శ్రీనివాస్ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది. సందర్భంగా మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందడం వలన వారి కుటుంబానికి ఆర్థికంగా చాలా భద్రత ఏర్పడుతుంది కనుక ప్రతి ఒక్కరూ జీవిత బీమా కుటుంబ పెద్ద కు కచ్చితంగా తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సిబ్బంది బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,బిడియం వినయ్ కుమార్ రెడ్డి,బిడియం రామచందర్,బీడీఇ మమత,డెవలప్మెంట్ ఆఫీసర్స్ కంకంటి సుదర్శన్ ,నర్సింలు,కుమార్, రాజు,అనంతరెడ్డి,పోచయ్య సురేష్,అనిత, సత్యమ్మ,సేల్స్ ఆఫీసర్స్ అనురాధ,అంజయ్య రాజు, రవి,వెంకటయ్య, సి పరమేశ్వర్, అరుణ్,కృష్ణారెడ్డి శ్రీనివాస్ పద్మ, గోపాల్, శారద,అరుణ్ బంద్ అయ్యా,శేఖర్ పవిత్ర మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం క్రీడాకారిణి నాగ వరహాలకు ఆర్థిక సహాయం



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి ద్వారా చదరంగ క్రీడాకారిణి బోను లలిత నాగ వరహాలకు ఆర్థిక సహాయం అందించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని అనపర్తి జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం చదరంగ క్రీడాకారిణి బోను లలిత నాగ వరహాలు కు స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ "ధాత్రి" సమకూర్చిన రూ. 28 వేలు ఆర్థికసహాయ చెక్ ను సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి పొలమూరులో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండపేట కు చెందిన నిరుపేద చదరంగ క్రీడాకారిణి బోను లలిత నాగవరహాలు పాల్గొన్న అనేక చదరంగ పోటీల్లో రాష్ట్ర,జాతీయ స్థాయిలో బహుమతులు సాధించడం జరిగిందని 2020 లో నేషనల్ ఉమెన్స్ చదరంగం పోటీల్లో మూడవ బహుమతి సాధించారని తెలిపారు. చెస్ ఆర్బిటర్ గా కూడా పనిచేస్తున్నారని, నేషనల్ సీనియర్ ఆర్బిటర్, కోచ్ కావాలనే ఉద్దేశంతో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ 2024 డిసెంబర్ 21వ న నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని అన్నారు. వరహాలు ఆశయానికి ఆర్థిక పరిస్థితి ఆటంకంగా మారాయని ఆమె ఆశయాన్ని ప్రోత్సహించాలనే పరీక్ష కోచింగ్,ఫీజుల నిమిత్తం రూ. 28 వేలు ఆర్థిక సహాయాన్ని సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి తరపున ఏర్పాటు చేశామని కృష్ణారెడ్డి చెప్పారు. పలు సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలనేది కూడా ట్రస్ట్ ఉద్దేశమని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పొలమూరు ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లిడి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మౌలిక వసతులు కలపని దేంగా కాలనీలా అభివృద్ధి: గాంధీ



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా నవ భారత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ నవ భారత్ నగర్ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా నవ భారత్ నగర్ కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల ను వేయాలని అసంపూర్తిగా మిగిలిపోయిన యు జి డి పనులు చేపట్టాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పిఎసి గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కాలనీ లో పర్యటిస్తానని, నవ భారత్ నగర్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, యు జి డి పనులు అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడి, రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , నవ భారత్ నగర్ కాలనీ వాసులు సాదిక్, కలిల్ , గిరీష్ తేజ్ రెడ్డి, సలీం, ఆఫ్రోజ్, ఉమాదేవి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 11:** హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మెదక్ జిల్లా ఇ%శీ%న్చార్జి మంత్రి కొండా సురేఖ మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహా మరియు నా రా య ం ణ ఖే డ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మరియు మంత్రులు సూచించారు ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశ నిర్దేశం చేశారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు అసెంబ్లీ పూర్తి అవ్వగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారుఅభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇంన్చార్జీలు చొరవ తీసుకోవాలని కోరారు కార్యకర్తలే పార్టీకి వెన్నుముకని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులను తయారు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు నాయకులంతా కలిసికట్టుగా పనిచేసే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదామని వారు చెప్పారుఈ కార్యక్రమంలో వారితోపాటు మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతు రావు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి చంద్రశేఖర్,మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, తదితర జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి ఇన్ టెర్న్ షిప్ ప్రోగ్రామ్ దరఖాస్తుకు నేటితో ముగింపు

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** ప్రధాన మంత్రి ఇంటర్నషిప్ ప్రోగ్రామ్ ద్వారా ఇన్ టెర్న్ షిప్ కు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులు ఇంటర్న్ షిప్ ఎక్కడ చేయాలి అన్నది ఎంపిక చేసుకోవడానికి పి. ఎమ్ ఇంటర్నషిప్ ప్రోగ్రాం కై నిర్దేశింపబడిన లింక్ తెరచి ఉందని ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి డి జీ మురళి , సహాయ సంచాలకులు ఏ ఎస్ ఆర్ మూర్తి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. నాపింట్స్ హెచ్ యు అందు చూపబడిన కంపెనీల జాబితా నుండి ఎంపికను నమోదు చేసుకో డానికి నేడు (బుధవారం)ఆఖరి తేదీ కావున వెంటనే పి ఎమ్ ఇన్ టెర్న్ షిప్ పొందే విద్యార్థిని,విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు pmintern-ship.mca.gov.in/ login/ పోర్టల్ లో పూర్తి సమాచారం తెలుగు లో కూడ పూరించి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆ ప్రకటనలో తెలిపారు.



# దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి

**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** జిల్లాలోని అనేక పట్టణాలు, గ్రామాల్లో దోమల విజృంభణ విపరీతంగా పెరిగిపోయింది. పగలు, రాత్రి అని తేడా లేకుండా దోమల స్వైర విహారం చేస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న దోమకాటు నుంచి తప్పించుకోలేక పోతున్నామని అధికారులు నిర్లక్ష్య ధోరణి వదిలి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దోమల బెడదతో నానా అవస్థలు పడుతున్నామని గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్,స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కలిపిస్తున్న మండలం స్థాయి అధికారులు మాత్రం అటువైపు దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చీకటి పడితే చాలు ఎక్కడికి వెళ్ళినా దోమలు స్వైర విహారం చేస్తున్నాయని జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ప్రతి ఇంటిలో కాయిల్స్, లిక్విడ్ సీసాల వినియోగానికి వేలాది రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందని ప్రజలు విస్తుపోతున్నారు. ఆ కాలం, ఈ కాలం అని లేకుండా నిత్యం దోమ కాటుకు గురి కావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణ పై దృష్టి సారించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫాగింగ్, పిచికారి చేసి దోమలను అరికట్టాలని పలువురు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఖనిలో షాపింగ్ కాంప్లెక్స్..!

## - 15కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని: మార్చి11:** గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో 15కోట్ల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతాన్ని ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్, సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్

**కోరుట్ల మార్చి11:** మహాత్మ జ్యోతిబాపూలే వెను కబడిన తరగతుల సంక్షేమ గు రుకుల బాలుర పాఠశాలలో మం గళవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్బి హెచ్ కె స్క్రీనింగ్ టీం ద్వారా స్టూడెంట్ కు జగిత్యాల హాస్పిటల్ లో కంటి పరీక్షలు నిర్వహించి కమి షనర్ చేతుల మీదుగా స్టూడెంట్ కి కంటి అద్దాలు పంపిణీ చేయడం జ రిగింది ప్రిన్సిపా ల్ ఎండి జుబేర్ డాక్టర్ అంజిత్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ జూనియర్ అసిస్టెంట్ ప్రగతి ఎన్విరాన్మెంట్ ఇం జనీర్ విష్ణు ముజీబ్ టిఎంసి సోమి డి శివ అశోక్ అనిల్ మెడికల్ ఆఫీ సర్ అఫ్సాన్ నిషాత్ రాధా ఫార్మ సిస్ట్ సరిత ఏఎన్ఎం అధ్యాపక బృందం పాల్గొన్నారు

# నూతన సీపీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజేపి నేతలు

**గోదావరిఖని: మార్చి11:** రామగుండం నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ని మంగళవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, మండల అధ్యక్షులు, మిట్టపెల్లి సతీష్ కుమార్, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, సిలువేరు అంజి పాల్గొన్నారు.



# గాల్లో విమానం.. బాంబు బెదిరింపు.. పైలెట్ ఏం చేశాడంటే?





**రష్యా** :గాల్లో విమానం.. రష్యా పక్క దేశంలో ప్రయాణం.. అసలే ఉక్రెయిన్-రష్యా వార్. ఇలాంటి సమయంలో బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఆగమేఘాలపై ఎయిర్ ఇండియా విమానం అక్కడ నుంచి వెనక్కి వచ్చేసింది. ఈ బాంబు బెదిరింపు కలకలం రేపింది.ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్లే ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ముంబయికి తిరిగి మళ్లించారు. బోయింగ్ 777 విమానం నాలుగు గంటల ప్రయాణం అనంతరం అజర్‌బైజన్ గగనతలంలో ఉన్న సమయంలో ఈ హెచ్చరిక వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పైలట్లకు సమాచారం అందించడంతో, వారు ముంబయి వైపు విమానాన్ని మళ్లించారు.విమానాశ్రయంలో ల్యాండ్ అయిన వెంటనే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. పరిశీలన అనంతరం ఇది నకిలీ హెచ్చరికగా తేలింది. మొత్తం 322 మంది ప్రయాణికులతో విమానం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిర్ధారణ అనంతరం విమానం మంగళవారం తెల్లవారుజామున తిరిగి న్యూయార్క్‌కు బయల్దేరుతుందని ఎయిరిండియా ప్రకటించింది.ఇదిలా ఉండగా, గతేడాది డిసెంబర్‌లో అజర్‌బైజన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన జె2-8243 విమానం ప్రమాదానికి గురై 38 మంది మరణించిన ఘటన మరవక ముందే తాజా ఘటన ఆందోళన కలిగించింది. రష్యా క్షిపణి దాడి కారణంగా విమానం కూలిందన్న ఆరోపణలూ వచ్చాయి.ఇటీవల ఎయిరిండియా తరచూ వివాదాల్లో నిలుస్తోంది. విమానా శ్రయంలో ఓ వృద్ధురాలికి వీల్‌ఛైర్ సదుపాయం అందించకపోవడంతో ఆమె నడుచుకుంటూ వెళ్లి పడిపోవడం, షికాగో-దిల్లీ విమానంలో టాయిలెట్లు పనిచేయకపోవడంతో 10 గంటల ప్రయాణం అనంతరం వెనక్కి తిరిగి వెళ్లడం వంటి సంఘటనలు విమానయాన సంస్థపై విమర్శలు తెచ్చిపెట్టాయి.

# మాంచి జోరు మీదున్న ర్యాపిడో.. టార్గెట్ 500 సిటీస్!




**కర్ణాటక** :బైక్.. ఆటో.. కారు.. వాహనం ఏదైనా కానీ బుక్ చేసిన కాసేపటికే ముంగిట్లోకి వచ్చి వాలే వాహనాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే రైడ్ సేవల సంస్థల్లో ఒకటి ర్యాపిడో. మిగిలిన వాటికి దీనికి ఉన్న తేడా ఏమంటే.. ర్యాపిడో అసలుసిసలు తెలుగోళ్ల కంపెనీ. అతి తక్కువ సమయంలో ఈ సంస్థ వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే తెలంగాణ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 50పైచిలుకు పట్టణాల్లో సేవలు అందిస్తున్న ఈ సంస్థ ఏడాదిలో 500 పట్టణాల్లో విస్తరించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ సత్తా చాటిన ర్యాపిడో తర్వాత టార్గెట్ తమిళనాడు.. కర్ణాటక.. ఆ తర్వాత ఉత్తరాది రాష్ట్రాల మీద ఫోకస్ చేయనుంది. ప్రస్తుతం రోజూ 33 లక్షల రైడ్ లు నమోదు అవుతున్నాయి. ఈ మొత్తం రైడ్లలో టూవీలర్ల విభాగం వాటానే ఎక్కువ. రోజుకు 15 లక్షల ట్రిప్పులు టూవీలర్ల విభాగంలో.. 13 లక్షల ట్రిప్పులు త్రీవీలర్ సెగ్మెంట్ లో.. 5 లక్షల ట్రిప్పులు కార్ల విభాగంలో ఉంటున్నాయని కంపెనీ చెబుతోంది.ఏడాది క్రితం ఫోర్ వీలర్ల విభాగంలోకి ఎంట్రీ ఇచ్చినప్పటికి గణనీయమైన వృద్ధిని నమోదు చేయటం విశేషం. అయితే.. మిగిలిన సంస్థల మాదిరి డ్రైవర్ల నుంచి కమీషన్ ప్రాతిపదికన కాకుండా ఫ్లాట్ ఫాం యాక్సెస్ ఫీజు విధానాన్ని అమలు చేయటం ద్వారా డ్రైవర్లకు ఆదాయం అదనంగా వస్తోంది. ఇది కూడా ర్యాపిడో వృద్ధికి కారణంగా చెబుతారు. మరి.. సంస్థ పబ్లిక్ ఇష్యూకు వస్తుందా? అంటే మాత్రం నో అంటే నో చెబుతున్నారు. కారణం.. ఇప్పటికే తమ వద్ద గణనీయమైన నిధులు ఉన్న నేపథ్యంలో ర్యాపిడో సేవల్ని విస్తరించటమే తప్పించి.. పబ్లిక్ ఇష్యూకు వెళ్లాల్సిన అవసరం లేదంటున్నారు. మిగిలిన సంస్థలకు కాస్త భిన్నమైన ఫార్మాట్ లో ర్యాపిడో వెళుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రణయ్ హత్య కేసులో ఏ2కు ఉరి.. కోర్టు సంచలన తీర్పు



**నల్లగొండ** :తెలుగు రాష్ట్రాల్లో ఏడేళ్ల కిందట తీవ్ర సంచలనం రేపింది ప్రణయ్ హత్య కేసు. అప్పటివరకు ఇలాంటి ఉదంతాలు జరిగినట్లు ఎక్కడా వెలుగులోకి రాలేదు. వచ్చినా అవేమంత సంచలనం కాలేదు. తన కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్న యువకుడిని భారీమొత్తంలో సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించిన ఉదంతం పెను దుమారం రేపింది.ప్రణయ్ హత్య కేసులో తాజాగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలనం తీర్పు వెల్లడించింది. ఈ కేసులో రెండో నిందితుడికి ఉరి శిక్ష విధించింది. మొదటి నిందుతుడు చనిపోగా.. మిగిలినవారికి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది.ఇదీ అసలు కేసు..ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు పెద్ద వ్యాపారి. సంపన్నుడైన ఆయనకు ఏకైక కుమార్తె అమృత. అగ్ర వర్ణానికి చెందిన ఈ యువతి దళిత యువకుడైన ప్రణయ్ ను ప్రేమించి పెళ్లాడింది. ఈ వివాహం మారుతీరావుకు అసలు ఇష్టం లేదు. దీంతో 2018 సెప్టెంబరు 14న సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్ ను హత్య చేయించాడు.భార్య, తల్లితో కలిసి ఆస్పత్రికి వెళ్లివస్తున్న ప్రణయ్ ను సుపారీ గ్యాంగ్ సభ్యుడు సుభాష్ కుమార్ శర్మ కత్తితో దారుణంగా నరికి చంపాడు. అక్కడికక్కడే ప్రణయ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసును అప్పట్లో నల్లగొండ ఎస్పీగా ఉన్న ఏవీ రంగనాథ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఎనిమిది మందిని నిందితులుగా పేర్కొంటూ 2019లో ఛార్జిషీటు దాఖలు చేసింది.ఐదేళ్లకు పైగా కోర్టులో విచారణ సాగింది. కొన్నాళ్ల కిందట వాదనలు ముగిశాయి. సోమవారం నల్లగొండ కోర్టు తీర్పు ఇస్తూ ప్రణయ్ ను కత్తితో నరికి చంపిన ఏ2 సుభాష్‌కుమార్‌శర్మకు ఉరి శిక్ష విధించింది. ఏ3 అస్గర్ అలీ, ఏ4 బారీ, ఏ5 కరీం, ఏ6 శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం. సుభాష్ గతంలో బెయిల్ కు ప్రయత్నించినా దొరకలేదు. అలీ వేరే కేసులో జైలులో ఉన్నాడు. మిగిలినవారికి బెయిల్ వచ్చింది.శ్రవణ్ కుమార్ అమృతకు సొంత బాబాయి.ఇక ఈ కేసులో ఏ1 మారుతీరావు. ఈయన 2020లో ఆత్మహత్యకు పాల్పడ్డారు.పెళ్లయిన 9 నెలలకే..ప్రణయ్, అమృత 2018 జనవరిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అదే ఏడాది సెప్టెంబరులో ప్రణయ్ హత్యకు గురయ్యాడు. కాగా, భర్త హత్య సమయానికి కే అమృతకు ఏడు నెలలు. ఆ తర్వాత ఆమెకు కుమారుడు పుట్టాడు.

# కరేబియన్ దేశంలో భారత సంతతి విద్యార్థిని మిస్సింగ్.. అసలేమైంది?



**అమెరికా** :అమెరికాలోని పిట్స్‌బర్గ్ యూని వర్సిటీలో చదువుతున్న భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి (20) కరేబియన్ దేశమైన డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యవ ంయ్యారు.వర్జీనియాలో నివాసం ఉండే సుదీక్ష మార్చి 6న మరో ఐదు గురు స్నేహితులతో కలిసి వెకేషన్ కోసం డొమి నికన్ రిపబ్లిక్‌లోని ప్యూంటా కానా ప్రాంతానికి వెళ్లారు. అక్కడ రియూ రిపబ్లికా రిసార్ట్ సమీపంలోని బీచ్ వద్ద నడుచుకుంటూ కనిపించిన ఆమె, ఆ తరువాత అదృశ్యమైంది.ఆమె కనిపించకపోవడంతో స్నేహితులు పోలీసులకు సమాచారం అందించగా, అధికారులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. గత నాలుగు రోజులుగా డ్రోన్లు, హెలికాప్టర్ల సాయంతో ఆమె కోసం శోధిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఆమె ఆచూకీ లభించలేదు. సముద్రంలో కొట్టుకుపోయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# క్యాడర్ కి పిఠాపురం వర్మ సంచలనాత్మక పిలుపు!



**పిఠాపురం** :పిఠాపురం వర్మ ఇపుడు ఏపీలో హాట్ టాపిక్ గా మారారు. ఎమ్మెల్సీ సీటు ఆయనకు తప్పకుండా ఇస్తారని అంతా అనుకుంటున్న నేపథ్యంలో భారీ షాక్ తగిలింది. మంగళగిరిలోనే గత కొన్ని రోజుల నుంచి వర్మ ఉన్నారు. ఎపుడైతే ఆయనకు సీటు రాలేదని తెలిసిందే వెంటనే వెనక్కి తిరిగి వచ్చేశారు. అయితే వర్మ రగిలిపోతున్నారని వార్తలు వచ్చాయి.కానీ ఆయనను టీడీపీ అధినాయకత్వం బుజ్జగించింది. అనేక సమీకరణల వల్లనే ఎమ్మెల్సీ సీటు ఈ సారి ఇవ్వలేకపోతున్నామని 2027లో కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో మెత్తబడిన వర్మ తన అనుచరులకు టీడీపీ క్యాడర్ కి పిలుపు ఇచ్చారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరడం విశేషం. ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు తగిన న్యాయం చేస్తారు అని కూడా వర్మ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో తన రాజకీయ ప్రయాణం 23 ఏళ్ళుగా కొనసాగుతోందని ఆయన చెప్పారు.పదవి రానంత మాత్రాన తాను బాధ పడేది లేదని అన్నారు. తనకు న్యాయం చేసేందుకు చంద్రబాబు ఎపుడూ ఆలోచిస్తారని వర్మ అన్నారు. కొన్ని సమీకరణల వల్లనే చంద్రబాబు తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేకపోవచ్చు అని వర్మ అన్నారు. ఇక తాను పిఠాపురం ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ వస్తున్నాను అని చెప్పుకున్నారు. అందువల్ల తనకు ఇదే పెద్ద పదవి అని కూడా వర్మ అనడం విశేషం.ఎన్నికల వేళ తానూ తన కుటుంబం మొత్తం పార్టీ ఆదేశాలను పాటించి పనిచేశామని వర్మ వివరించారు. ఏపీలో చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని ఆయన అన్నారు. తనకు పదవి రాలేదని క్యాడర్ దిగులు చెందవద్దని, అంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడాలని సహనంతో ముందుకు సాగాలని వర్మ కోరారు.ఇదిలా ఉంటే వర్మకు పదవి దక్కక పోవడం పట్ల చర్చ అయితే సాగుతోంది. క్యాడర్ విషయానికి వస్తే వారు పార్టీని వీడమంటున్నారు. పిఠాపురం వర్మ 2002 నుంచి తెలుగుదేశంలో ఉంటూ వచ్చారు. ఆయనకు 2014లో చంద్రబాబు పార్టీ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా గెలిచి మళ్ళీ టీడీపీలో చేరిపోయారు.

అలా చంద్రబాబు పట్ల వర్మ పూర్తి విశ్వాసంతో ఉంటూ వస్తున్నారు ఆయన మాట మీదనే అయిదేళ్ల పాటు కష్టపడి నియోజకవర్గంలో టీడీపీని అన్ని విధాలుగా బలోపేతం చేసుకున్నా కూడా చివరి నిముషంలో పొత్తులలో భాగంగా జనసేనకు ఈ సీటు అప్పగించారని అంటున్నారు. అంతే కాకుండా తన పోటీగానే భావించి మరీ కూటమి విజయానికి వర్మ కృషి చేశారని అంటున్నారు.ఇక ఇప్పటికి ఏడు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయ్యాయి. మొదట రెండు పదవులు గత ఏడాది ఖాళీ అయితే ఒక దానిని జనసేనకు ఇచ్చారు. మరొకటి టీడీపీ తీసుకుంది. ఇక ఈ మధ్యలో అయిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వర్మ పేరుని తీసుకోలేదు. లేటెస్ట్ గా అయిదు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయితే టీడీపీకి మూడే దక్కాయి. అందులో తొలి ప్రయార్టీ వర్మకే ఇస్తారని అనుకున్నారు. కానీ దక్కలేదు. మరో రెండేళ్ళ పాటు వర్మ నిరీక్షించాలని అంటున్నారు.అయితే ఈ లోగానే వర్మకు రాష్ట్ర స్థాయి పదవిని ఇస్తారని అంటున్నారు. టీడీపీకి బలమైన నేతగా ఉన్న వర్మను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోదని అంటున్నారు. పైగా వర్మ కూడా పార్టీ పట్ల వీర విధేయుడిగా ఉంటున్నారని అంటున్నారు. మొత్తానికి వర్మ క్యడర్ కి ఇచ్చిన పిలుపుతో ఆయన అసంతృప్తి అంటున్నారు.

# అక్కడ నచ్చిన అమ్మాయితో వెళ్లిపోవచ్చు



**గుజరాత్** :భారతదేశంలోని గిరిజన తెగలు వారి ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ, ఆధునిక సమాజానికి భిన్నంగా జీవిస్తున్నారు. అడవుల్లో నివసించే ఈ తెగలు, ప్రాచీన జీవన విధానాన్ని పాటిస్తూ, వారి సాంస్కృతిక మూలాలను భద్రంగా ఉంచుకుంటున్నారు. గిరిజనుల వివాహ వ్యవస్థ, పండుగలు, పూజాపద్ధతులు ఇతర సమాజాల కంటే విభిన్నంగా ఉంటాయి. కొంతమంది తెగల్లో బహుభార్యత్వం అమలులో ఉండగా, మరికొందరు స్వేచ్ఛాయుత వివాహ విధానాలను అనుసరిస్తుంటారు.- భగోరియా ఆచారం.. ప్రేమకు స్వేచ్ఛ ఇచ్చిన గిరిజన సంప్రదాయంభారతదేశంలోని అతిపెద్ద గిరిజన సమూహాల్లో భిల్, భిలాలా తెగలు ప్రముఖమైనవి. గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో నివసించే ఈ తెగల్లో హోలీ పండుగకు ముందుగా జరిగే భగోరియా ఉత్సవం ఎంతో విశిష్టమైనది. ఈ ఆచారం పంటల సీజన్ ముగింపు సందర్భంగా జరుపుకునే ఉత్సవాల్లో భాగంగా నిర్వహించబడుతుంది. ఈ వేడుకలలో యువతీ, యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం పొందుతారు. యువకులు తమకు నచ్చిన యువతికి గులాల్ (ఎరుపు రంగు) రాస్తారు. యువతికి అతను నచ్చితే, ఆమె కూడా గులాల్ రాసి అంగీకారం తెలియజేస్తుంది. నచ్చకపోతే, ఆమె రంగును తుడిచేయడంతో ఆ ప్రతిపాదన తిరస్కరించబడినట్లు భావిస్తారు.-స్వేచ్ఛాయుత వివాహ విధానంఈ సంప్రదాయం ప్రకారం.. పరస్పర అంగీకారం కుదిరిన జంటలు కొన్ని రోజుల పాటు కలిసి వెళ్లిపోతారు (ఎలోప్‌మెంట్). అనంతరం వారి కుటుంబ సభ్యులు, తెగ పెద్దలు జాతి పంచాయతీల ద్వారా ఈ వివాహాన్ని అంగీకరిస్తారు. భగోరియా పద్ధతి ద్వారా వివాహం చేసుకున్న దంపతులను సమాజం అంగీకరించడం గమనార్హం.-భగోరియా.. పేరుకు వెనుక ఉన్న కథనాలుఈ ఆచారం పేరుకు సంబంధించి విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరి ప్రకారం, 'భగోరియా' అనే పేరు 'భాగ్' (పరుగు) పదం నుండి వచ్చినది, ఎందుకంటే ఈ విధానం ఎలోప్‌మెంట్ పై ఆధారపడి ఉంటుంది. మరికొందరు దీనిని భగోర్ గ్రామం, లేదా భగ్, గౌరి (శివపార్వతులు) తత్వంతో ముడిపడి ఉన్న సంప్రదాయంగా పేర్కొంటారు.
- ఆధునిక ప్రభావంకాలక్రమేణా విద్య, ఆధునిక జీవన శైలులు ఈ సంప్రదాయంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, మధ్యప్రదేశ్‌లోని జహాబువా, ధార్, ఖర్గోన్ ప్రాంతాల్లో ఈ ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది. ఇది భిల్, భిలాలా తెగల సంస్కృతిలో వ్యక్తిగత స్వేచ్ఛను, ప్రేమ వివాహాల ప్రాధాన్యతను సూచించే ఒక ప్రత్యేకమైన ఆచారంగా నిలిచింది.భగోరియా ఆచారం గిరిజన తెగల సాంప్రదాయాలలో ప్రేమ, స్వేచ్ఛ, ప్రతీకగా నిలుస్తోంది.

# ఈ దెబ్బతో దాసోజు శ్రవణ్ సుడి తిరగనుందంతే



**సికింద్రాబాద్** :ఏం ఉన్నా లేకున్నా రాజకీయాల్లో అదృష్టం మాత్రం పక్కాగా ఉండాలి. అదే కానీ లేకుండా పదవి చేతికి వచ్చి కూడా చేజారిపోతుంది. ఇందుకు చాలామంది రాజకీయ నేతలు కనిపించినా.. సమకాలీన రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా అలుపెరగని పోరు చేస్తున్న దాసోజు శ్రవణ్ కు ఒక్కటంటే ఒక్కసారి కూడా ప్రజాప్రతినిధిగా అవకాశం వచ్చింది లేదు. ఇదే ఆయన్ను ఐరెన్ లెగ్ అంటూ కొందరు గేలి చేస్తున్నా.. ఆ బాధను గుండెల్లో దాచుకొని మరీ.. పట్టువదలని విక్రమార్కుడి మాదిరి ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు.

చూస్తుంటే.. తాజాగా ఆయన మీద ఉన్న సెంటిమెంట్ మరక తీరిపోనుందనే చెప్పాలి. తాజాగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫు అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ను ఎంపిక చేస్తూ గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. విషయాల మీద పట్టుతో పాటు.. ఎలాంటి అంశం మీదనైనా సరే.. తన వాదనతో కన్వీన్స్ చేసే సత్తా అతడి సొంతం. విద్యార్థి నాయకుడిగా.. ఉద్యమ నేతగా.. బీసీ నేతగా తెలంగాణ వ్యాప్తంగా సుపరిచితుడైనప్పటికీ.. పదవి విషయంలో మాత్రం ఆయనకు కొరత ఉంది.ఐటీ ఉద్యోగిగా మంచి పొజిషన్ లో ఉండి.. రాజకీయాల మీద ఉన్న ఫ్యాషన్ తో ఎంట్రీ ఇచ్చిన దాసోజు శ్రవణ్.. ఉమ్మడి రాష్ట్రంలో మొదటిసారి ప్రజారాజ్యం పార్టీ తరఫున సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. ఓటమి పాలయ్యారు. అప్పట్లో పవన్ కల్యాణ్ కు అత్యంత సన్నిహితంగా ఉన్న ఆయన.. ఆ తర్వాత ఆయన ఇప్పటి బీఆర్ఎస్ అప్పటి టీఆర్ఎస్ లో చేరారు. అయినా ఎక్కువ కాలం ఆ పార్టీలో ఉండలేకపోయారు.

ఆ తర్వాత కాంగ్రెస్ లో జాయిన్ కావటమే కాదు.. రాహుల్ గాంధీ కోటరీలో చోటు దక్కించుకున్నాడు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా సానుకూల ఫలితం రాలేదు. మళ్లీ కొంతకాలానికి బీఆర్ఎస్ లో చేరారు. ఈ మధ్యలో ఎన్నో అంశాల మీద తన వాదనలతో అందరి చూపు తన మీద పడేలా చేశారు. పలు పార్టీ మేనిఫెస్టో తయారీలోనూ కీలక పాత్ర పోషించినా.. ఆయనకు రాజ్యాంగ పదవిమాత్రం దక్కలేదు.ఆయన సుడి ఎంత దారుణంగా ఉంటుందంటే.. బీఆర్ఎస్ లో చేరిన తర్వాత 2023లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు. సాధారణంగా ఇలాంటివి ఇట్టే అయిపోతుంటాయి. కానీ.. అప్పటి గవర్నర్ తమిళ సై ఆయన అభ్యర్థిత్వాన్ని రిజెక్టు చేశారు. దీంతో హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసు ఒక కొలిక్కి రాలేదు. తాజాగా ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఉన్న ఐదు స్థానాలకు కాంగ్రెస్ - సీపీఐలు నాలుగు స్థానాల్లోనే పోటీ చేయటంతో.. ఉన్న ఒక్క స్థానం బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య సరిపోతుంది కాబట్టి.. ఆయన ఈసారి రాజ్యాంగ పదవిని సొంతం చేసుకోవటానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవనే చెప్పాలి. ఈ దెబ్బతో ఆయన్ను ఉద్దేశించి చేసే వ్యాఖ్యలకు చెక్ పడుతుందని చెప్పాలి.ఏళ్లకు ఏళ్లుగా ఊరిస్తున్న రాజ్యాంగ పదవి ఆయన చేతికి వచ్చేలా చేయటంతో కేసీఆర్ కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పక తప్పదు.

# నాయకులు లేరు.. సలహాదారుడే సర్వం.. వైసీపీ కీలక నిర్ణయం!



**అమరావతి**:సాధారణంగా.. ఏ పార్టీ అయినా కీలక కార్యక్రమాలు చేపట్టినప్పుడు నాయకులను రంగంలోకి దింపుతుం ది. ఎంత మంది సలహాదారులు ఉన్నా.. వారిని తెరచాటునే ఉంచేయడం పార్టీలు చేసే పని. వాస్తవానికి టీడీపీకి, జనసేనకు కూడా.. అనేక మంది సలహాదారులు ఉన్నారు. కానీ.. వారు ఎప్పుడు తెరమీదకు వచ్చి నాయకులతో నేరుగా సంప్రదింపులు చేసిన పరిస్థితి లేదు. అంతేకాదు, కీలక కార్యక్రమాలను భుజాన వేసుకున్నది కూడా లేదు.కానీ, చిత్రంగా వైసీపీలో మాత్రం కీలక సలదారుడు, ప్రస్తుతం అందరి నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా మరోసారి తెరమీదికి వచ్చారు. అన్నీ ఆయనే అయినా.. ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని భావిస్తున్న యువత పోరు నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి సంబంధించిన సంపూర్ణ బాధ్యతలను వైసీపీ అధినేత జగన్.. సలహాదారు సజ్జలకు అప్పగించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆయన యువతను సమాయత్తం చేయడంతోపాటు.. ఈ నిరసనను విజయవంతం చేసేందుకు పని చేస్తున్నారు.ఎందుకీ నిరసన..రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు నిధులను కూటమి సర్కారు విడుదల చేయాల్సి ఉంది . ఇవి 3900 కోట్ల రూపాయల వరకు ఉన్నాయని వైసీపీ చెబుతోంది. అయితే.. కూటమి సర్కారు తాజాగా ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్లో 2600 కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంటు నిధుల కింద చూపించింది. దీనిని వైసీపీ తప్పుబడుతోంది. ఇవ్వాల్సిన మొత్తం.. 3900 కోట్లు అయితే.. కూటమి ప్రభుత్వం 2600 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని విమర్శిస్తోంది.ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో విద్యార్థులకు రీయింబర్స్‌మెంటు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకు యువత పోరు పేరుతో వైసీపీ శ్రీకారం చుట్టింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# బోరుగడ్డ ఎపిసోడ్ లోనూ బాబు సర్కారుపై తమ్ముళ్ల ఆగ్రహం!



**బోరుగడ్డ :**అధికారంలో లేనప్పుడు జరిగే తప్పుల్ని.. సర్ది చెప్పుకోవచ్చు. చేతిలో తిరుగులేని రాజ్యాధికారం ఉన్నప్పుడు.. పార్టీ ఇమేజ్ ను.. పార్టీ అధినేత మొదలు ముఖ్యనేతల వరకు ఇష్టారాజ్యంగా మాట్లాడిన అరాచకవాదులను శిక్షించే వేళలోనూ నిర్లక్ష్యం.. తప్పులు జరగటమా? అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సాధారణంగా తాము అభిమానించే.. ఆరాధించే పార్టీ అధికారంలో ఉన్న వేళలో.. పాలనలో చోటు చేసుకునే తప్పుల్ని.. వారి అభిమానులు.. కార్యకర్తలు కవర్ చేయటం.. పార్టీకి.. ప్రభుత్వానికి దన్నుగా నిలుస్తూ.. అధినేతను కవర్ చేయటం కనిపిస్తూ ఉంటుంది. కానీ.. తెలుగు తమ్ముళ్లు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.బాబు ప్రభుత్వంలో జరుగుతున్న తప్పుల్ని.. రాజకీయ ప్రత్యర్థుల కంటే బలంగా ప్రశ్నిస్తూ.. జరుగుతున్న పొరపాట్లను కడిగి పారేస్తున్న వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటికి మొన్న ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా వ్యవహరించిన జీవీ రెడ్డి చేత రాజీనామా చేయించటం.. అతడి విషయంలో పార్టీ అధినేత.. ముఖ్యమంత్రిచంద్రబాబు వ్యవహరించిన తీరును తెలుగుతమ్ముళ్లు సోషల్ మీడియాలో ప్రదర్శించిన ఆగ్రహం.. జీవీ రెడ్డికి దన్నుగా నిలిచిన తీరును చూసిన చాలామంది విస్మయానికి గురయ్యారు.వైసీపీ నేతలు.. కార్యకర్తలు.. అభిమానులు అయితే.. పండుగ చేసుకున్నారు. తాము చేయలేని డ్యామేజ్ ను తెలుగు తమ్ముళ్లే చేస్తున్నారంటూ మాట్లాడేసుకోవటం కనిపించింది. ఈ తీరును కొన్ని మీడియా సంస్థలు సైతం తప్పు పట్టాయి. అయితే.. తెలుగు తమ్ముళ్ల వాదన మరోలా ఉంది. తాము పార్టీకి.. ప్రభుత్వానికి విజిల్ బ్లోయర్లుగా ఉంటామని.. గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు చేసిన తప్పుల్ని చూడనట్లుగా వ్యవహరించటం వల్లే భారీ డ్యామేజ్ జరిగి.. పాలనా పగ్గాలు సైతం చేజారాయని.. అందుకే ఈసారి అందుకు భిన్నంగా బాబు చేసే తప్పుల్ని ఎవరో కాదు.. తామే ముందు స్పందిస్తామని చెబుతున్నారు. ఒక రకంగా చంద్రబాబుకు విషయం నేరుగా అర్థమయ్యేందుకే తామిలా వ్యవహరిస్తున్నట్లుగా చెబుతున్నారు.

తప్పులు జరిగినప్పుడు చూడనట్లుగా వ్యవహరిస్తూ.. ఆ తప్పుల్ని పెంచి పెద్ద చేయటం నిజమైన అభిమాని చేసే పని కాదు. చంద్రబాబు మీద అభిమానం.. ఆయన చేసే తప్పుల మీద ఎందుకు ఉండాలి? ఆయనకు అసలు విషయం తెలిసేలా చేయటం మా కనీస కర్తవ్యం కదా? బాబు చేతిలో అధికారం లేనప్పుడు..ఆయన్ను జైల్లో పెట్టినప్పుడు రోడ్ల మీదకు వచ్చి పని చేసింది.. పోరాడింది టీడీపీ నేతలు కాదు. తామేనన్న విషయాన్ని మర్చిపోకూడదని చరిత్రను సైతం తవ్వి మరీ తమ వాదనను వినిపిస్తున్నారు తెలుగుతమ్ముళ్లు. ప్రభుత్వాలు చేసే తప్పులను కళ్లు మూసికొని ఏమీ జరగనట్లుగా ఉండమని.. న్యాయం వైపే ఉంటామన్న వాదన తెలుగు తమ్ముళ్లది. జీవీ రెడ్డి విషయంలో జరిగిన తప్పును సైతం అందుకు ఓపెన్ గా చంద్రబాబును విమర్శలతో ఉక్కిరిబిక్కిరి చేసినట్లుగా చెబుతున్నారు. పార్టీకి విధేయుడిగాఉండే జీవీ రెడ్డి ఒకవేళ నిజంగానే తప్పు చేస్తే.. పిలిపించుకొని పర్సనల్ గా కౌన్సెలింగ్ ఇవ్వాలి. పార్టీకి.. ప్రభుత్వానికి జరిగే ఇబ్బందిని అర్థమయ్యేలా చెప్పాలే తప్పించి.. రాజీనామా చేయిస్తారా? అన్న ప్రశ్నను సంధిస్తున్నారు.జీవీ రెడ్డి ఎపిసోడ్ ముగియక ముందే.. జైల్లో ఉన్న బోరుగడ్డ అనిల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే.. అధికారంలో ఉండి కూడా కంట్రోల్ చేయకపోవటం ఏమిటి? తప్పుడు వ్యాఖ్యలు చేయటమే కాదు.. నోటికి వచ్చినట్లుగా మాట్లాడిన బోరుగడ్డ జైల్లో ఉండి కూడా తన హవా నడిపించటం బాబు సర్కారు ఫెయిల్యూర్ కాకుండా ఇంకేం అవుతుంది? అని ప్రశ్నిస్తున్నారు. బోరుగడ్డ లాంటోళ్లు జైలుకు వెళ్లినప్పుడు.. చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటున్న వేళ.. ఏమేం జరుగుతున్నాయి? బోరుగడ్డ లాంటోళ్లు జైల్లో ఉన్నప్పుడు ఏమేం చేస్తున్నారన్న నిఘా పార్టీ తరఫు కానీ ప్రభుత్వం తరఫు కానీ లేకపోవటాన్ని తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు.మొత్తంగా జీవీ రెడ్డి ఎపిసోడ్ లో ఏ తీరును తెలుగు తమ్ముళ్లు ప్రదర్శించారో... అలాంటి తీరునే బోరుగడ్డ ఎపిసోడ్ లోనూ తెలుగుతమ్ముళ్లు స్పందిస్తున్నారు. జైల్లో ఉన్నప్పుడు తనకు కావాల్సిన వారితో ఫోన్ లో స్వేచ్ఛగా ఎలా మాట్లాడారన్న ప్రశ్నతో పాటు.. ఇంత జరుగుతున్నా సీఎం చంద్రబాబుకు సమాచారం లేకపోవటం ఏమిటి? మీడియాలో కథనాలు వచ్చిన తర్వాత ఉలిక్కిపడటం ఏమిటి? ఈ నిర్లక్ష్యం? అలక్ష్యంపై సీరియస్ అవుతున్నారు తెలుగు తమ్ముళ్లు.

# స్టాక్ మార్కెట్ ను తీవ్రంగా దెబ్బ తీసిన టాప్ 4 అంశాలివే!



**అమెరికా :**ప్రపంచ మార్కెట్లు ప్రతికూలంగా ఉన్న వేళలోనూ రాణించిన భారత స్టాక్ మార్కెట్.. ఇటీవల కాలంలో తీవ్ర ఒడిదుదుకులకు లోను కావటమే కాదు.. సప్తాల సూచీ రికార్డు స్థాయిలో సాగటం తెలిసిందే. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది రోజులు నేలచూపులు చూసిన సూచీల దెబ్బకు స్టాక్ మార్కెట్ లో మదుపరులు సొమ్ము లక్షల కోట్ల రూపాయిలు ఆవిరి కావటం.. తోపు స్టాకులు సైతం షాక్ తిన్న దుస్థితి. ఇంతకూ ఇలాంటి పరిస్థితికి దారి తీసిన టాప్ 4 అంశాలేంటి? విదేశీ మదుపరులు అమ్మకాలు గడిచిన నాలుగేళ్లలో ఏ విధంగా ఉన్నాయి? లాంటి అంశాల్ని చూస్తే..స్టాక్ మార్కెట్ నేలచూపులు చూడటానికి దారి తీసిన 4 కీలక అంశాల్ని చూస్తే..1. బారత్ సహా పలు దేశాల ఉత్పత్తులపై టారిఫ్ లను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటిస్తున్న నేపథ్యంలో వాణిజ్య ఉద్రిక్తతలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. ఇది ప్రధానంగా మదుపరుల ఆందోళనకు కారణం.2. దేశీయంగా నిరుత్సాహకరంగా వెలువడిన కార్పొరేట్ ఫలితాలు సెంటిమెంట్ ను మరింత దారుణంగా దెబ్బ తీశాయి. దీంతో.. పరిస్థితులు మరింత క్లిష్టమైన పరిస్థితికి తెర తీస్తున్నాయి.3. డాలర్ తో పోలిస్తే రూపాయి మారక విలువ క్షీణిస్తున్న నేపథ్యంలో ఐక్యత అమ్మకాలు జరుపుతున్న ఎఫ్ పీఐలకు లభించే ప్రతిఫలం తగ్గుతోంది. మూలధన లాభాల పన్ను కూడా విదేశీ మదుపర్లను నిరుత్సాహానికి గురి చేస్తోంది. ఈ కారణంతోనే ఇక్కడ స్టాక్స్ అమ్మేసి.. పన్నుభారం లేని మార్కెట్లకు తమ పెట్టుబడులను తరలిస్తున్నారు.4. పెద్ద వ్యాపారాలకు అండగా చైనా సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలు. అక్కడి స్టాక్స్ విలువలు అందుబాటులో ఉన్నాయన్న అంచనాలు విదేశీ మదుపరులను.. మన దగ్గర పెట్టుబడులు పెట్టే వారిని డ్రాగన్ దేశం ఆకర్షిస్తోంది. దీంతో.. విదేశీ పెట్టుబడులు ఇక్కడి నుంచి అక్కడకు తరలి వెళుతున్నాయి. ఏదాది క్రితంతో పోలిస్తే హాంగ్ సెంగ్ సూచీ 23.48 శాతం రాణిస్తే.. దేశీయ నిఫ్టీ 5 శాతం నష్టపోవటమే దీనికి నిదర్శనం.మరి.. ఎంతకాలం ఇలాంటి పరిస్థితి ఉంటుంది? అన్నది ప్రధాన ప్రశ్న. మార్కెట్ వర్గాలు.. నిపుణులు అంచనాల్ని చూస్తే.. ఇదేమీ దీర్ఘకాలం సాగదని చెబుతున్నారు. ఎందుకంటే.. చైనా కార్పొరేట్ సంస్థల ఫలితాలు 2008 నుంచి అంతగా రాణించకపోవటమే దీనికి కారణంగా చెబుతున్నారు. దాలర్ ఇండెక్స్ క్షీణత నేపథ్యంలో మన స్టాక్ మార్కెట్లో విదేశీ మదుపరుల అమ్మకాలు తగ్గుతాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే.. దీనికి ఎంత కాలం పడుతుందన్న దానిపై మాత్రం స్పష్టత ఇవ్వట్లేదు.మరోవైపు విదేశీ మదుపరులు పెడుతున్న పెట్టుబడులు.. అమ్మకాల్ని చూస్తే.. 2022లో నికర విక్రయాలు రూ.1.21లక్షల కోట్లు ఉంటే.. 2023లో నికర కొనుగోళ్లు రూ.1.71 లక్షల కోట్లు ఉన్నాయి. 2024లో నికర పెట్టుబడులు భారీగా తగ్గాయి. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది కేవలం రూ.427 కోట్లకు పరిమితం కావటం గమనార్హం. ఈ ఏడాది విషయానికి వస్తే.. ఇప్పటివరకు అంటే.. రెండు నెలల పది రోజుల కాలానికి (సుమారుగా 70 రోజుల వ్యవధిలో) విదేశీ మదుపరులు అమ్మేసిన స్టాకుల విలువ రూ.1.37 లక్షల కోట్లు. ఇదే.. మార్కెట్ సెంటిమెంట్ ను దారుణంగా దెబ్బ తీసి.. సూచీలు నేలచూపులు చూసేలా చేశాయి. స్టాక్ మార్కెట్ బేర్ మనే పరిస్థితులకు కారణమయ్యాయి.

# కాంగ్రెస్ అభ్యర్థులు ముగ్గురు ఆణిముత్యాలేనా?



**నల్గొండ జిల్లా :**ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల వేళ దెబ్బ పడిన తెలంగాణ అధికారపక్షం.. అప్రతిష్టను మూటకట్టుకుంది. అధికారం చేతిలో ఉన్న వేళలోనూ సిట్టింగ్ సీటును చేజార్చుకోవటం వెనుక పక్కా కసరత్తు జరగలేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. దీనికి అగ్రనాయకత్వం మొదలు రాష్ట్ర నాయకత్వం వైఫల్యాలే ఓటమికి కారణాలుగా భావిస్తున్న పరిస్థితి. ఇలాంటి వేళ.. తాజాగా జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల(ఎమ్మెల్యేల కోటా)కు అభ్యర్థుల ఎంపిక ఎలా సాగుతుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. సంఖ్యా బలాన్ని పరిగణలోకి తీసుకుంటే నాలుగు స్థానాల్లో పోటీ చేసే వీలున్నా.. మిత్రధర్మాన్ని పాటిస్తూ మూడు స్థానాలకు పరిమితం కావటం తెలిసిందే. తాజాగా ప్రకటించిన అభ్యర్థులు ముగ్గురు ముగ్గురే అన్న మాట వినిపిస్తోంది. పార్టీని నమ్ముకొన్న వారు.. పార్టీకి సుదీర్ఘకాలంగా విధేయతతో వ్యవహరించిన వారికే కేటాయింపులు జరిపారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ముగ్గురు అభ్యర్థుల బ్యాక్ గ్రౌండ్ ను.. పార్టీ విషయంలో వారు వ్యవహరించిన తీరును చూస్తే ఈ విషయం అర్థమవుతుందని చెప్పాలి.

కొందరు రాజకీయ నేతలు ఎంత కష్టపడినా.. లక్ మాత్రం ఉండదు. ప్రతికూల పరిస్థితుల్లో టికెట్ వచ్చి ఓడిపోవటం.. పార్టీకి అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడు పార్టీ టికెట్ ఇవ్వకపోవటం లాంటివి జరుగుతాయి అలాంటి కోవలోకే వస్తారు అద్దంకి దయాకర్. తాజాగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ కు టికెట్ కేటాయింపు విషయం వెల్లడైనంతనే.. పార్టీలోని అన్ని వర్గాల నుంచి వచ్చిన మాట.. ఎట్టకేలకు న్యాయం జరిగిందని. ఎందుకంటే.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ ఆయనకే కేటాయిస్తారన్న ప్రచారం సాగింది.అనూహ్య పరిణామాలతో అద్దంకి దయాకర్ కు కాకుండా సామేల్ కు టికెట్ దక్కింది. కట్ చేస్తే.. 2024 లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ టికెట్ ఇస్తామని పార్టీ మాట ఇచ్చినా అది కూడా నెరవేరలేదు. చివర్లో హ్యాండ్ ఇచ్చిన పరిస్థితి. దీంతో.. పని చేసి.. పార్టీకి వినయవిధేయతలతో వ్యవహరించే వారికి టికెట్లు ఇవ్వరా? అన్న ప్రశ్న తలెత్తింది.ఈ విమర్శలకు తాజాగా అభ్యర్థిగా ఎంపిక చేస్తూ ఫుల్ స్టాప్ పెట్టేసింది కాంగ్రెస్ అధినాయకత్వం. 1971 ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నెమ్మికల్ గ్రామంలో పుట్టిన అద్దంకి ఉన్నత విద్యావంతుడు. పీహెచ్ డీ పూర్తిచేసిన ఆయన 2014, 2018లో తుంగుర్తి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. పీసీసీ అధికార ప్రతినిధిగా పని చేసిన ఆయన ఎట్టకేలకు ఈ ఎన్నికలతో ప్రజాప్రతినిధి కానున్నారని చెప్పాలి.

ఎస్టీ వర్గానికి చెందిన శంకర్ నాయక్ 1972లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కేతావత్ తండాలో పుట్టారు. వ్యవసాయం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన ఆయన 1998 – 2001 వరకు దామెరచర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశారు. 2001, 2014 స్థానిక ఎన్నికల్లో దామెరచర్ల జనరల్ సీటు నుంచి జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన ఎస్టీగా ఆయనదో హిస్టరీ. 2006-11 వరకు దామెరచర్ల మండల పరిషత్ అధ్యక్షుడిగా.. 2011-14 వరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా.. 2016-19 వరకు మిర్యాలగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా.. 2019 నుంచి నల్గొండ డీసీసీ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు.ప్రజల్లో పేరుతో పాటు.. అగ్రనాయకురాలిగా గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయంగా సరైన స్థానానికి ఎదిగే విషయంలో విజయశాంతి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. సొంతంగా పార్టీ పెట్టినప్పటి నుంచి వివిధ పార్టీల్లో పని చేసినప్పటికి ఆమెకు సరైన పదవులు దక్కలేదు. ఎన్నికల్లో గెలిచినా.. ఆమె తీసుకున్న నిర్ణయాల కారణంగా ఆమెకు దక్కాల్సిన పదవులు దక్కలేదని చెప్పాలి. బీఆర్ఎస్.. బీజేపీలో పని చేసిన ఆమె.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాస్త ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె..చెబుతారు.

# వైసీపీ ఎమ్మెల్యే '11 ప్లేయర్స్' ట్వీట్..




**అమరావతి:**టీమ్ ఇండియా గత రాత్రి ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుత విజయాన్ని సాధించింది, 12 సంవత్సరాల తర్వాత ఆ ప్రతిష్టాత్మక ట్రోఫీని ముద్దాడింది. దీంతో దేశమంతా ఈ చారిత్రాత్మక విజయాన్ని సంబరాలు చేసుకు ంటుండగా, వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా ఈ అవకాశాన్ని తమకు అను కూలంగా మలచుకోవడానికి ప్రయ త్నిం చారు.వైసీపీ యెర్రగొండపాలెం ఎమ్మెల్యే టి. చంద్రశేఖర్ భారత జట్టు 11 మంది ఆటగాళ్లతో ఎలాంటి కూటములు లేకుండా గెలిచిందని 100 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమైందని పేర్కొన్నారు. "ఎవరి పొతులేకుండా ఇండియా 11 మెంబర్స్ తో నిజాయితీగా కప్ గెలిచింది. 4 సంవత్సరాల తర్వాత ఏపీలో ఇదే రిపీట్ అవుతుంది," అని ఎమ్మెల్యే తన ట్వీట్‌లో రాశారు.ఇక్కడ ఎమ్మెల్యే అర్థం చెప్పాలనుకున్నది.. భారత జట్టు ఎలాంటి కూటములు లేకుండా గెలిచిందని, '11' సంఖ్య తాము కలిగిన ఎమ్మెల్యే సీట్ల సంఖ్యకు సంకేతమని.. అయితే ఆయన పార్టీ కార్యకర్తల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేసిన ఈ ప్రయత్నం, అందుకు విరుద్ధంగా ట్రోలింగ్‌కు గురైంది.ఎన్డీయే కూటమి మద్దతుదారులు సరదాగా స్పందిస్తూ, "టీమ్ ఇండియా 'వై నాట్ 175' అనలేదు కదా.. చివరికి 11 ఆటగాళ్లతోనే గెలిచింది," అని వ్యంగ్యంగా కామెంట్ చేశారు. మరొకరు "క్రికెట్‌కి, రాజకీయాలకి పోలిక తెలియని ఈ ఎమ్మెల్యే, స్పోర్ట్స్‌లో కూటములు ఉండవని కూడా తెలియదా?" అని చమత్కరించారు.వైసీపీ ఎమ్మెల్యే పార్టీ వైసీపీకి బూస్ట్ ను ఇవ్వాలనే ఉద్దేశంతో చేసిన ఈ ట్వీట్, సాక్షాత్తూ ఆయనకే ఎదురుదెబ్బ తగిలినట్లైంది.. టీమ్ ఇండియా అందరి ప్రశంసలు అందుకుంటుండగా ఈ ఎమ్మెల్యే ట్వీట్ మాత్రం సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురవుతోంది.అందుకే అంటారు.. ఏదైనా కానీ సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా దాని పూర్వపరాలు తెలుసుకొని పోస్టులు పెట్టాలి.. లేదంటే ఇలానే ఎదురుదెబ్బలు తగిలే అవకాశాలు ఉంటాయి.

# శంషాబాద్ లో త్రుటిలో ఘోర ప్రమాదం తప్పింది



**శంషాబాద్ :**పైలెట్ చాకచక్యంతో పాటు..చివరి నిమిషంలో అధికారుల అలెర్టుతో ఘోర విషాదం త్రుటిలో తప్పింది. విన్నంతనే ఒళ్లు గగుర్పాటుకు గురి చేసే ఈ ఉదంతంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటివరకు శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయానికి మరకల్లేవు. ఇంతకూ అసలేం జరిగిందంటే..ఆదివారం ఉదయం గోవా నుంచి ఇండిగో ఎయిర్ లైన్స్ 6ఈ–6973 విమాన సర్వీస్ 150 మంది ప్రయాణికులతో శంషాబాద్ మీదుగా వైజాగ్ బయలుదేరి వెళ్లాలి. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ చేయటానికి ఏటీసీ అధికారులు అనుమతించారు. పైలెట్ సైతం విమానం హైడ్రాలిక్ గేర్ ను సిద్ధం చేశారు.విమాన సర్వీస్ ను డౌన్ చేసిన పైలట్ అప్పటికే రన్ వే మీద టేకాఫ్ తీసుకోవటానికి సిద్ధంగా ఉన్న మరో విమానాన్ని గుర్తించారు. ముంచుకొస్తున్న అపాయాన్ని గుర్తించిన పైలెట్..క్షణంలో వెయ్యో వంతు అన్నంత వేగంగా అప్రమత్తమయ్యాడు. వెంటనే తన ఫ్లైట్ ను గాల్లోకి లేపాడు.దీంతో.. పెను ప్రమాదం త్రుటిలో తప్పించి.. పది నిమిషాలు గాల్లో చక్కర్లు కొట్టిన విమానం.. ఆ తర్వాత మరోసారి గ్రౌండ్ క్లియరెన్సు తీసుకొని సేఫ్ గా ల్యాండ్ చేశాడు. అసలేం జరిగిందో అర్థం కాని ప్రయాణికులు కంగారు పడ్డారు. అయితే.. ఎలాంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా దిగటంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత షెడ్యూల్ లో భాగంగా శంషాబాద్ నుంచి వైజాగ్ కు బయలుదేరి వెళ్లింది. ఈ మొత్తం ఎపిసోడ్ లో పైలెట్ ను అభినందించాలి. అతగాడు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. చేసుకునేది.

# తెలంగాణాలో భానుడి ప్రతాపం.. వారంరోజుల్లో భగభగలే!

**నల్గొండ జిల్లా :**తెలుగు రాష్ట్రాల్లో ప్రచండ భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది జనవరి చివరివారం నుండి ఎండలు ప్రారంభమయ్యాయి .ప్రస్తుతం మార్చి నెల మొదటి వారంలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి.ఒక్కసారిగా అల్లాడుతున్న జనంఉన్నప్పుడు 11 దాటితే రోడ్లమీదకు వెళ్లాలంటేనే జనం భయపడే పరిస్థితి వచ్చింది. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుండి ఎండలు మండుతున్నాయి. తీవ్రమైన ఎండలతో పాటుగా, వేడి గాలులు కూడా వీస్తున్నాయి. జనం ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇప్పుడే ఉష్ణోగ్రతలు ఇలా ఉంటే రానున్న ఐదు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.రానున్న ఐదు రోజుల్లో సగటు ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుండి 40 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే నిన్న తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ఎండలు దంచికొట్టాయి. నిన్న అత్యధి కంగా నల్గొండ జిల్లా చిట్యాల లో 39.8 డిగ్రీల సెల్సియస్ గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికా రులు వెల్లడించారు.ఈ వారం ఎండల తీవ్రత పెరుగుతుందని అంచనా నామ రోజైపు హనుమకొండ, భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్, మేడ్చల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సూర్యాపేట, వనపర్తి, మహబూబాబాద్ జిల్లాలలో గరిష్ట ఉష్ణోగ్రత 39.7కి గా నమోదైనట్లు వెల్లడించారు. ఇదిలా ఉంటే హైదరాబాద్ నగరంలోని 37కి ఉష్ణోగ్రత నమోదైనట్లు సమాచారం. ఇక రాష్ట్రంలో ముందు ముందు మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఎండలలో జాగ్రత్తముఖ్యంగా ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ తగిలే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల మధ్య బయటకు వెళ్లకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురికాకుండా మజ్జిగ, కొబ్బరి నీళ్లు, జ్యూస్ తాగాలని చెబుతున్నారు.



# ఎంత సింపుల్లో.. పెళ్లితోనే సింప్లిసిటీ చాటిన ఆ బీజేపీ యువ ఎంపీ



**బెంగళూరు :**పెళ్లంటే ఇప్పుడు పెద్ద ఆర్భాటం.. ఆకాశమంత పందిరి.. భూదేవి అంత విస్తరి చేసి అంగరంగ వైభవంగా చేస్తారు. అంబానీ ఇంటా అయితే ముందస్తు వేడుకల నుంచి పెళ్లి వేడుకల వరకు కోట్లలో ఖర్చు. చార్టెడ్ ఫ్లైట్ లు.. భారీ భోజనాల, డెకరేషన్లు, విందులు వినోదాలు.. అబ్బో ఆ పెళ్లిళ్ల సభాలతో సభావిస్తృత అన్నట్లుగా చేసుకుంటారు. కానీ ఓ యువ ఎంపీ మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచాడు. తన పెళ్లిని సాదాసీదాగా చేసుకున్నాడు. అంతే కాదు.. అనవసరంగా ఖర్చు పెట్టుకోవద్దని తన పెళ్లికి వచ్చేవారికి ఓ పిలుపునిచ్చాడు.భారతీయ జనతా పార్టీ యువ ఎంపీ తేజస్వీ సూర్య ఇటీవల చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీత, భరతనాట్య కళాకారిణి శివశ్రీ స్కంద ప్రసాద్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి రిసెప్షన్ ఆదివారం బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకకు ముందుగా తేజస్వి సూర్య ఒక కీలక విజ్ఞప్తి చేశారు. అదే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.తమ వివాహ సమయంలో అతిథులు భారీగా పూల బొకేలు తీసుకురావడంతో, పెళ్లి జరిగిన 24 గంటల్లోనే వాటిలో 85% పూలను పారవేయాల్సి వచ్చిందని తేజస్వి తెలిపారు.

# 16న జరిగే బహిరంగ సభ.. ఘన్పూర్ దిశను మార్చే సభ

- నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నా..
- జఫర్ గడ్ మండలంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు తీసుకువస్తా..
- జఫర్ గడ్ మండలంలో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
- ఈ నెల 16న సీఎంతో రూ. 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అనంతరం భారీ భాహిరంగ సభలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- బహిరంగ సభకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త తరలిరావాలి





**హనుమకొండ, మార్చి 11 :** ఈనెల 16వ తేదీన నిర్వహించే భారీ బహిరంగ సభస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ దిశను మార్చే సభ, అభివృద్ధికి దోహదం చేసే సభ అని కావున నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్ గడ్ మండల కేంద్రంలో జఫర్ గడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుందుకు, నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు, ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, ప్రతీ గ్రామానికి బీటిరోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులను చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లపైగా నిధులు తీసుకువచ్చానని తెలిపారు. ఈ రూ. 800కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేసి అత్యధిక నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి మనందరం ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేసి నియోజకవర్గంలో మన బలంఏంటో చూపించాలని అన్నారు. ఇంకా 4రోజుల సమయం మాత్రమే ఉందని కావున ఏ గ్రామంలోని నాయకులు ఆ గ్రామంలో మహిళలు, రైతులను పెద్ద సంఖ్యలో తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సభ మన నియోజకవర్గదిశను మార్చే సభ అని కావున ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందు ఉండి నడవాలని, మనందరం కలిసి 16న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసుకుం దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆసుపత్రుల పై కఠిన చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు



**హనుమకొండ, మార్చి 11:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ తన బృందం చే ఒక ప్రైవేట్ హాస్పిటల్లో సంభవించిన మాతృ మరణముల గురించి తెలుసుకొని వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి ఒక ఎక్స్పర్ట్ కమిటీని నియమిస్తున్నామని తెలిపినారు ఎక్స్పర్ట్ కమిటీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు అదేవిధంగా ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ అపోలో ఎన్ఎస్ఆర్ వైస్ హాస్పిటల్ లలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది అనంతరం మాట్లాడుతూ.. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు క్లినిక్కులు, పోలీక్లినిక్కులు, హాస్పిటల్స్ నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని కోరారు. జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పోలీ క్లినిక్కులు, ల్యాబ్ లు, హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, నేత్ర క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హెూమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని హాస్పిటల్స్, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని, లేనిచో పెనాలిటీ, సీస్ చేయటము, అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రలపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడును అని తెలిపారు. ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని, వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని వారి దగ్గర మందుల నిల్వ ఉంచు కోరాదని అయన తెలిపారు. ప్రతి వైద్యుడు కూడా "ప్రిస్క్రిప్షన్ క్లియర్గా" మాత్రమే వ్రయాలని కోరారు.ప్రతి క్లినిక్, పోలీక్లినిక్, నర్సింగ్ హెూమ్, హాస్పిటల్స్, ఆయుష్ క్లినికల్, పోలీ క్లినిక్ ఆసుపత్రుల వారు వారి వారి సెంటర్లలో వసూలు చేయి ఫీజుల వివరములు తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ఆ ప్రకారమే రోగుల నుండి చార్జీలు వసూలు చేయాలనీ, అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారి, వారి ఇంస్టిట్యూట్స్లో పని చేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నంబర్లు, వారి వారి విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలని కోరారు. ప్రతి హాస్పిటల్, నర్సింగ్ హెూమ్ వారు నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నట్టు అయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో సిజేరియన్ ఎక్కువగా ఉంది కాబట్టి తప్పనిసరిగా ఇండికేషన్ఉన్న కేసులకు మాత్రమే సి-సెక్షన్ కాన్పులు చేయాలి. అనవసరంగా ఇండికేషన కాకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే వైద్య అధికారులు కేసు ఆడిట్ చేసి అనవసరంగా సి సెక్షన్ చేసిన హాస్పిటల్స్ పై చర్యలు తీసుకుంటారు మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపీపీ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబండలంకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షలో అబార్షన్స్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్స్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల చేసిన అబార్షన్స్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో అందించాలని కోరారు. గైనకాలజిస్టులు ఏఆర్టి సరోగసి లెవెల్ వన్ లెవల్ టు, రిజిస్ట్రేషన్లు కలిగిఉన్న వారు మాత్రమే ఐవిఎఫ్ సెంటర్లు నడుపుకోవడానికి నడుపుకోవడానికి అర్హులని తెలిపినారు అర్హులు . మా ప్రత్యేక తనిఖీ బృందాలు లోపాలను గుర్తించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చిన జబ్బుల గురుంచి పేషెంట్లకు తప్పనిసరిగా వారికీ అర్ధమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులని కూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు, బాధ్యతలు ప్రతి ఆసుపత్రలో తెలిపే విదంగా బోర్డులను ఏర్పాటు చేయాలనీ కోరారు. జిల్లాలో తనికీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆస్పత్రలు, తనికీ చేస్తుంటాయని, తనికీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల అనుమతులకు సంబందించిన సర్టిఫికెట్లు, సిబ్బంది వివరములు చూపించవలెనని కోరారు. ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్చన డిప్యూటీ అనిల్ కుమార్, మనోజ, ఎల్ డి కంప్యూటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బడుగులకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించడం హర్షణీయం

- బీసీ ఉద్యమ స్పూర్తితోనే ఎమ్మెల్సీ ఎంపికలలో సామాజిక న్యాయం
- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ, మార్చి 11** రాష్ట్రంలో రోజు రోజుకు బిసిలో వస్తున్న రాజకీయ చైతన్య స్పూర్తితోనే.. అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎంపికల్లో బడుగులకు సామాజిక న్యాయం పాటించారని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల ఆదరణ, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు ఓటు బ్యాంకుతో సంఘటితం కావడం, బీసీలు నిరంతరం ఉద్యమించడన్ని గమనించిన అధికార కాంగ్రెస్ పార్టీ మూడు ఎమ్మెల్సీ స్థానాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు, టిఆర్ఎస్, సిపిఐ కూడా బీసీ అభ్యర్థులను ప్రకటించడం అభినందనమని అన్నారు. తెలంగాణ చరిత్రలో మొదటిసారి అగ్రకుల అభ్యర్థులు లేకుండా అన్ని పార్టీలు పోటీపడి బడుగులకు అవకాశం కల్పించడం శుభపరిణామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎంపికలో 100% అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గాని, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా ప్రకారం వారికి సీట్లు కేటాయిస్తేనే అన్ని పార్టీలకు రాజకీయ మనుగడ ఉంటుందని, బీసీలను విస్మరిస్తే ఫలితాలు తారుమారు కాక తప్పదని అన్నారు. అన్ని పార్టీల నుండి ఎంపికైన కొత్త ఎమ్మెల్సీ అభ్యర్థులకు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ వీల్ చైర్ క్రికెటర్ను అభినందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న



**మహబూబాబాద్, మార్చి 11 :** సీరోలు మండలం చిలుక్కోయాలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈనెల 5వ తారీఖున ఒడిస్సాలో జాతీయ వీల్ చైర్ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్ర తరపున ఖమ్మం నుండి ఎంపికైన బండ్ల రాము గెలుపొందడం జరిగింది. మొదటిసారిగా సొంత గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వారిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేరయ్య లు కలిసి వారిని శాల్వాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ... మన గ్రామం నుండి ఒక జాతీయ స్థాయిలో టోర్నమెంట్లో గెలుపొందడం మన గ్రామానికి గర్వకరణం అని అన్నారు. ఈ సందర్భంగా బండ్ల రాము మాట్లాడుతూ.. నాకు మంచి అవకాశం కల్పించి నన్ను అంత దూరం పంపించిన గ్రామం నాయకులకు యువతకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నా పట్ల శ్రద్ధ చూపి నాకు సాయం చేసిన ప్రతి ఒక్కరికి నేను రుణపడి ఉంటాను అని అన్నారు. యొక్క కార్యక్రమంలో గ్రామ యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.








## 5వ డివిజన్ హుస్సైనీపురలో మున్సిపల్ కార్మికులతో డ్రైనేజీలోని చెత్తను తొలగించి మురికి నీరు వెళ్లేలా చేపించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షబానా మహమ్మద్...

**కరీంనగర్ టౌన్ మార్చి 11:** ఈరోజు కరీంనగర్ నగరంలోని 5వ డివిజన్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షబానా మహమ్మద్ మున్సిపల్ కార్మికులతో డ్రైనేజీలోని చెత్తను తొలగించి మురికి నీరు వెళ్లేలా చేపించడం జరిగింది.. ఇండ్లలో నుండి మురుగు నీరు మోరీలలో వెళ్లకుండా రోడ్డు పైకి వస్తుండటంతో డివిజన్ ప్రజలు కాంగ్రెస్ నాయకురాలు మొహ మ్మద్ షబానా చెప్పడంతో మున్సిపల్ అధికారులతో మాట్లాడి పరిశుద్ధ కార్మికులచే పనులు చేపిస్తు వారికి సూచనలు ఇస్తున్న షబానా మొహమ్మద్, కాలనీలను క్లీన్ చెపిస్తూ మొరిలలో చెత్తాచె దారం వుండకుండా పరిశుభ్రంగా వుండాలనే ఉద్దేశ్యంతో గల్లి గల్లిలలో పర్యటిస్తూ కాలనీలను శుభ్రంగా ఉండేలా చేస్తున్న షబా నా మొహమ్మద్ను డివిజన్ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలీస్ కమిషనర్ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత సమద్ నవాబ్...



**కరీంనగర్,మార్చ్11:** కరీంనగర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌస్ ఆలం ను టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తామని సమద్ నవాబ్ చెప్పారు. పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా పటిష్ఠ చర్యలు ఎస్ ఈ సాలియా నాయక్

**జగిత్యాల, మర్చి 11:** రాబోవు వేసవి కాలానికి విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. అందులో భాగంగా జగిత్యాల డివిజన్ పరిధిలోని టౌన్ 1 సెక్షన్ లో వీక్లీ బజార్ స్కూల్ ఏరియా లోని SS-234/100 కె.వి.ఏ నియంత్రిక సామర్థ్యంని 160 కె.వి.ఏ కు పెంచి ఛార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ గోపీ కృష్ణ , ఏ డీ ఈ జవహర్ లాల్ నాయక్, ఏ.ఈ సతీష్, విద్యుత్ సిబ్బంది మరియు వినియోగదారులు పాల్గొన్నారు.





# రిజల్ట్స్ టైం.. ఎదురు చూస్తున్న గ్రూప్-1 అభ్యర్థులు.. ఏ టైంకి అంటే ?



**హైదరాబాద్ :**తెలంగాణలో గ్రూప్ 1 పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న అభ్య ర్థులకు టీజీపీఎస్సీ గుడ్ న్యూస్ ప్రకటి ంచింది. ఈరోజు ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. గత ఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకూ గ్రూప్-1 మెయిన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 563 పోస్టులకు గానూ, 31,403 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలను టీజీపీఎస్సీ వెల్లడించనుంది.ఫలితాల వెల్లడిలో భాగంగా తొలుత ప్రధాన పరీక్షల మార్కుల ప్రకటనతో గ్రూప్-1 తుది నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆ తరువాత అభ్యర్థుల నుంచి రీకౌంటింగ్ ఆప్షన్లు స్వీకరించి, ఆ ప్రక్రియ ముగిసిన అనంతరం 1:2 నిష్పత్తిలో జాబితా వెల్లడించనుంది. అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నారు. అలానే మంగళవారం నాడు గ్రూప్-2 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్, 14న గ్రూప్-3 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించనుంది.“పూజలు, యజ్ఞయాగాదులు షురూ”తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తరువాత మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలు ఇవే కావడం విశేషం. గ్రూప్-1 ఫలితాల విడుదలలో సమస్యలు ఎదురవ్వగా.. నెల క్రితం దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో ఫలితాల విడుదలకు మార్గం సుగుమమైంది.

# రైతుల ఖాతాల్లో రూ 20 వేలు అర్హతలు, ముహూర్తం పై తాజా ప్రకటన

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం మరో కీలక ప్రకటన చేసింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు పైన స్పష్టత ఇచ్చింది. ఇప్పటికే 2025-26 వార్షిక బడ్జెట్ లో ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది. అసెంబ్లీ వేదికగా ఈ పథకం అమలు ముమూర్తంతో పాటుగా అర్హతల పైన క్లారిటీ వచ్చింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే పథకం అమలు చేస్తామని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అదే సమయంలో కౌలు రైతులకు అమలు విషయంలోనూ తమ వైఖరి స్పష్టం చేసింది.అన్నదాత సుఖీభవవ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నదాత సుఖీభవ పథకంపై కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ వేదికగా పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం 2025-26 వార్షిక బడ్జెట్ లో రూ 9,400 కోట్లు కేటాయించింది. ఈ పథకం వచ్చే ఆర్దిక సంవత్సరం మే నెలలో అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. ప్రతీ రైతుకు రూ 20 వేలు అందిస్తామని చెప్పారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద రూ 6 వేలు రైతులకు అందుతున్నాయని వివరించారు. ఆ రూ 6 వేలు మినహాయించి... రూ 14వేల చొప్పున అర్హత ఉన్న ప్రతీ రైతు ఖాతాలో జమ చేస్తామని వెల్లడించారు. దాదాపు ఆరు లక్షల మంది రైతులు వెబ్ ల్యాండ్ లో పేర్లు నమోదు చేసుకోలేదన్నారు. ఈ పథకం అమలులో వారికి



అమలు అయ్యేలా నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసారు. భూములు లేని వ్యవసాయ రైతులకు పథకం అమలు చేస్తామని వివరించారు. కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం కసరత్తు చేస్తుందని చెప్పారు. నిరుపేద కౌలు రైతులకు ఈ పథకం అందుతుందని మంత్రి క్లారిటీ ఇచ్చారు. పీఎం కిసాన్ తరహాలోనే మూడు విడతల్లో అమలు చేయాలనేది ఏపీ ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందులో భాగంగా మే లో అమలు చేస్తామని మంత్రి అచ్చెన్న అసెంబ్లీలో స్పష్టం చేసారు. రాష్ట్రంలో దాదాపు 55 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది జరుగుతుందని ప్రభుత్వం లెక్కలు వేస్తోంది.మార్గదర్శకాలుజిఅన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్న అందరికీ అందిస్తామని మంత్రి అచ్చెన్న స్పష్టం చేసారు. పథకం విధి విధానాల పైన కసరత్తు జరుగుతోంది. అదే విధంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. పంటలకు భీమా సౌకర్యంతో పాటుగా భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు మద్దతుగా నిలుస్తామన్నారు. ఇక, ఇటు వైసీపీ అన్నదాత సుఖీభవ పథకం కింద బడ్జెట్ లో ప్రతిపాదించిన నిధుల పైన విమర్శలు చేస్తోంది. వైసీపీ హయాంలో కైలు రైతుల్లో అందరికీ ఈ పథకం అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం ప్రకటించే మార్గదర్శకాల కోసం రైతులు వేచి చూస్తున్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలను ఉపేక్షించం.. రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

**గోదావరిఖని:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం 24 గంటలు పని చేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన సీపీగా నియమితులైన అంబర్ కిషోర్ ఝా మొదటగా సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నూతన -టె-క్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తామని, ల్యాండ్



మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతామన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ప్రజల సహకారంతో ముందుకెళ్తామన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ.. చట్ట పరిధిలో సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటు-లో ఉన్న డీసీపీలతోపాటు- తనను కూడా నెరుగా కలవొచ్చని వారికి అండగా పనిచేస్తామన్నారు.కాగా, 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్డీగా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు- 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు.ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్‌గా నియమించబడ్డారు. అంతకుముందు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్.. మరో ఇద్దరు ఆనవాళ్లు !

**శ్రీశైలం :**శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టులో చోటు చేసుకున్న విషాద ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. గత నెల 22న జరిగిన ప్రమాదం కారణంగా ఎనిమిది మంది టన్నెల్లోనే చిక్కుకుపోయారు. వారంతా మృతి చెందగా వారి మృతదేహాలను వెలికితీసేందుకు 17 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. సొరంగంలో చిక్కుకున్న వారిని ఒక్కొక్కరికిగా గుర్తిస్తున్నారు. ఆదివారం నాడు ఒక మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు.మృతదేహం ఎత్తు, చేతి కడియం సహా పలు ఆనవాళ్లను బట్టి పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్‌ప్రీత్‌సింగ్ గా గుర్తించారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని జాగ్రత్తగా వెలికితీశారు. అయితే ఇప్పుడు గురుప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైన చోటే మరో ఇద్దరి ఆనవాళ్లు గుర్తించినట్టు తెలుస్తోంది. నేడు ఇద్దరి మృతదేహాలను వెలికి తీసే అవకాశం ఉందని సమాచారం.గుర్‌ప్రీత్‌సింగ్ స్వస్థలం పంజాబ్ రాష్ట్రంలోని తరన్‌తరాన్. ఆయన రాబిన్స్ సంస్థలో



2022 నుంచి టీబీఎం ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. గుర్ ప్రీత్ కు భార్య రాజేందర్ కౌర్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారంతా స్వస్థలంలో ఉండగా గుర్‌ప్రీత్ మాత్రం మూడేళ్లుగా దోమలపెంటలోని రాబిన్స్ క్యాంపులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్, క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అధికారులు తవ్వకాలు చేపదుతున్నారు. గుర్ ప్రీత్ మృతదేహాన్ని డీ2 ప్రాంతంలోనే గుర్తించారు. గుర్‌ప్రీత్‌సింగ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల పరిహారం అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. మృతదేహాన్ని స్వస్థలానికి తరలించనున్నట్లు తెలిపారు.ఇక డీ1, డీ3 ప్రాంతాల్లో 8 అడుగుల లోతు వరకు తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇనుప ప్లేట్లు, రాడ్స్ అడ్డుగా ఉండటంతో ప్లాస్మా కట్టర్ల సాయంతో వాటిని కత్తిరిస్తున్నారు. అలాగే రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ కట్టింగ్, డీ వాటరింగ్ పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో.. దాని ద్వారా శిథిలాలను ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు.

# మంగళగిరికి లోకేష్ గుడ్ న్యూస్-ఫ్రీగా ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణం..!



**మంగళగిరి:**ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఇవాళ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. నియోజకవర్గంలోని రెండు కీలక ప్రాంతాలకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ బస్సుల్లో ఇలా నియోజకవర్గం ప్రజలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. దీంతో మంగళగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.0ఈరోజు మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను ప్రారంభించాను. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. నా విజ్ఞప్తి మేరకు మెగా ఇంజనీరింగ్ సంస్థ సిఎస్ఆర్‌మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మంత్రి లోకేష్.. మెగా ఇంజనీరింగ్ సంస్థను ఒప్పించి నిధుల నుంచి బస్సులను సమకూరేలా చేశారు. దీంతో మెగా సంస్థ 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్రా 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను ఇచ్చింది.ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది.కూటమిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కుంపటి రాజేస్తున్నాయా ? అసలేం జరుగుతోంది ? ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒకసారి ఛార్జీ తో 150 కిలోమీటర్ల వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ , రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో కలిగి ఉంటాయి.

# కూటమిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కుంపటి రాజేస్తున్నాయా ? అసలేం జరుగుతోంది ?

**పిఠాపురం :**ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఇటీవలే నోటిఫికేషన్ వచ్చింది. ఈ క్రమంలోనే కూటమి పార్టీలు అభ్యర్థులను కూడా ప్రకటించాయి. మొత్తం ఐదు స్థానాల్లో మూడు టీడీపీకి, ఒకటి జనసేనకు, మరొకటి బీజేపీ దక్కించుకున్నాయి. ముందుగా ఎమ్మెల్యే కోటా ఐదింటిలో జనసేన పార్టీ తరపున కొణిదెల నాగబాబు దక్కించుకున్నారు. టీడీపీ తరపున బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడుకు ఛాన్స్ ఇచ్చారు. చివరి నిమిషంలో భాజపా పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో ఆ పార్టీకి ఒక సీటు కేటాయించారు. సోము వీర్రాజుకు బీజేపీ పెద్దలు అవకాశం ఇచ్చారు.ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు ఈరోజు చివరి రోజు కావడంతో కూటమికి చెందిన మిగిలి నలుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. టీడీపీ అభ్యర్థులు బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు, బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా.. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.“ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను అనౌన్స్.. ఎవరికి ఛాన్స్ దక్కిందంటే ?”అయితే మరోవైపు ఎమ్మెల్సీ స్థానం కోసం ఆశపెట్టుకున్న నేతలు కొంత మేర అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. ఎమ్మెల్సీ స్థానం ఆశించిన వారిలో సుమారు 25 మంది ఉన్నారు. వారిలో దాదాపు 10 మంది మాత్రం సీరియస్‌గా ప్రయత్నాలు చేయగా.. పలువురు మాత్రం ఏకంగా



సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను సైతం తమ మద్దతుదారులతో కలిసి అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే ఛాన్స్ దక్కించుకొని నేతల్లో ముఖ్యంగా హర్ట్ అయిన వారిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.సదరు నేతలను ఇప్పటికే పార్టీ పెద్దలు సైతం ఫోన్ లో మాట్లాడి సర్దిచెప్పారని అంటున్నారు. ఈసారి అవకాశం దక్కని వారికి 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయని అప్పుడు అవకాశం కల్పిస్తామని ఆశావహులకు పార్టీ పెద్దలు చెబుతున్నారు. ఇక లేటెస్ట్ గా ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే వర్మ స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో 23 ఏళ్లుగా ప్రయాణం కొనసాగుతోందని.. తనకు పదవి రానంత మాత్రన బాధపడాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ సమీకరణాల కారణంగా పదవి ఇవ్వలేకపోయి ఉండొచ్చన్నారు. చంద్రబాబు తనకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తారని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని వ్యాఖ్యానించారు.మరో వైపు ఎమ్మెల్సీ స్థానం ఆశించి భంగపడ్డ దేవినేని ఉమామహేశ్వరరావు సైతం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై నోరు విప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్నికైన కావలి గ్రీష్మ, బీధ రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడుకు దేవినేని ఉమా అభినందనలు తెలియజేశారు. శాసనమండలిలో పార్టీ. ప్రజల వాణిని వినిపించడంతో పాటు, ప్రతిపక్ష సభ్యుల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేసి వైసీపీ దుర్మార్గపు నిర్ణయాలను, అవినీతిని ఎండగట్టాలని సూచించారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కావలి గ్రీష్మ, బీధ రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు గార్లకు నా అభినందనలు?శాసనమండలిలో పార్టీ మరియు ప్రజల వాణిని వినిపించడంతోపాటు.. ప్రతిపక్ష కుటిల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేసి వైసీపీ దుర్మార్గపు నిర్ణయాలను అవినీతిని ఎండగట్టడంలో ముందుండాలనిఅయితే నేతలు బయటికి అంతా బాగానే ఉన్నట్టు చెబుతున్నప్పటికీ.. లోపల మాత్రం అసంతృప్తిగానే ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ప్రతిసారీ సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని సొంత నేతలకు అన్యాయం జరుగుతోందని టీడీపీలోని మరో వర్గం సైతం ఓపెన్ గానే కామెంట్స్ చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం కూటమి నేతల్లో ఒకింత కుంపటి రాజేసిందని తెలుస్తోంది. చూడాలఈ మరి రానున్న రోజుల్లో అయినా చంద్రబాబు టీడీపీ నేతలను సంతృప్తి పరుస్తారా లేదా అని...

# కోడెల చావు వెనుక విజయసాయిరెడ్డి ? పల్నాడులో ఫిర్యాదు..!





**పల్నాడు :**వైసీపీలో ఒకప్పుడు అంతా తానై చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి తాజాగా రాజకీయాలకు గుడ్ బై చెప్పేసినా గత తప్పిదాలు మాత్రం ఆయన్ను వీడటం లేదు. ఇప్పటికే కాకినాడ పోర్టు వాటాల బదిలీ సహా పలు కేసుల్లో ఆయన పాత్రపై ఆరోపణలు, కేసులు ఉన్నాయి. ఇప్పుడు పల్నాడులో సాయిరెడ్డితో పాటు నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపైనా ఇవాళ ఓ కేసు దాఖలైంది. దీంతో సాయిరెడ్డి మరోసారి తెరపైకి వచ్చారు.పల్నాడు ప్రాంతానికి చెందిన మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో ఆత్మహత్య చేసుకున్నారు. దీని వెనుక విజయసాయిరెడ్డితో పాటు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు నరసరావుపేట పోలీసు స్టేషన్ లో ఇవాళ ఫిర్యాదు చేశారు. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఆయన కుమారుడు శివరామకృష్ణపై తప్పుడు కేసులు పెట్టించారని వీరిపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు.“వైసీపీపై తొడగొట్టి - ఎమ్మెల్సీ సీటు పట్టిన గ్రీష్మ..!!”వీరు పెట్టించిన తప్పుడు కేసుల వల్ల మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య చేసుకున్నారని ఫిర్యాదులో టీడీపీ నేతలు ఆరోపించారు. 2019లో కోడెలకు లంచం ఇచ్చినట్లు వీరు మాజీ రంజీ క్రికెటర్ నాగరాజుతో తప్పుడు కేసు పెట్టించారని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. నరసరావుపేట టు టౌన్ పిఎస్ లో ఈ ముగ్గురిపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసేందుకు సిద్దమవుతున్నారు.

# చాహల్‌తో ఉన్న అమ్మాయి ఎవరో తెలుసా.. అందుకే భార్యకు విడాకులా..?



టీమిండియా క్రికెటర్ చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో చాహల్ తళుక్కున మెరిశాడు.అయితే ఇందులో విచిత్రం ఏముందని అనుకుంటున్నారా..?. ఇక్కడే ఉంది అసలు మ్యాటర్. మనోడి సింగిల్‌గా వచ్చి మ్యాచ్ చూస్తే ఎటువంటి సమస్య ఉండేది కాదు.చాహల్ ఓ అమ్మాయితో కలిసి మ్యాచ్‌ను చూడటానికి వచ్చాడు.దుబాయ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, చాహల్ స్టాండ్స్‌లో ఒక మహిళతో కనిపించాడు.ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. చాహల్‌తో కనిపించిన ఆ మిస్టరీ గర్ల్ ఎవరా అని నెటిజన్లు ఆరా తీయగా, ఆమె ఓ ఆర్జేగా తెలుస్తోంది.సదరు యువతి పేరు ఆర్జే మహావాష్. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్, యూట్యూబర్ , రేడియో జాకీగా మహావాష్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ప్రాంక్ వీడియోలతో బాగా పాపులర్ అయ్యారు.యుజ్వేంద్ర చాహల్తో ఆమె కనిపించడం వలన ఆమె వార్తల్లో నిలిచారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో వీరిద్దరూ కలిసి కనిపించారు. వీరిద్దరి మధ్య డేటింగ్ జరుగుతోందని పుకార్లు వచ్చాయి, అయితే మహావాష్ వాటిని ఖండించారు.ప్రముఖ నటుడుతో క్రికెటర్ భార్య ఎఫైర్.. పెళ్లికి ముందే ప్రెగ్నెంట్ఇదిలా ఉంటే తనిష్క కపూర్ అనే హీరోయిన్‌తో చాహల్ డేటింగ్ చేస్తోన్నట్టు ప్రచారం జరుగుతోంది.తనిష్క కపూర్ కన్నడలో రెండు సినిమాల్లో నటించింది. ధనశ్రీతో పరిచయం కాకముందే వీరిద్దరూ డేటింగ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అప్పట్లో ఈ వార్తలను చాహల్ ఖండించాడు. పెళ్లి అయిన తర్వాత కూడా తనిష్క కపూర్‌తో చాహల్ సీక్రెట్ అఫైర్ నడిపించాడని, దాంతో ధనశ్రీతో గొడవలు మొదలయ్యాయనే వాదను కూడా తెరపైకి వచ్చింది. చాహల్ వ్యవహారం నచ్చకనే ధనశ్రీ వర్మ విడాకులు ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.భార్య ధనశ్రీ వర్మతో విడాకుల కేసు నడుస్తున్న సమయంలో చాహల్ ఇలా తనిష్క కపూర్‌తో కనిపించడం సంచలనంగా మారింది. చాహల్ తనిష్క కపూర్‌తో కనిపించడంపై నెటిజన్లు రకరకాలుగా రియాక్ట్ అవుతున్నారు.చాహల్ కొత్త ప్రియురాలు ఈమె అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే, భార్యకు విడాకులిచ్చి, కొత్త ప్రియురాలను సెట్ చేసుకున్నాడని మరి కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ఈ అమ్మాయి కారణంగానే ధనశ్రీ వర్మ చాహల్‌కు విడాకులిచ్చి ఉంటుదనే అభిప్రాయాన్ని మరికొందరు వ్యక్తం చేస్తున్నారు. చాహల్ ఇటీవలే తన భార్య ధనశ్రీ వర్మకు విడాకులిచ్చాడు.చాహల్,ధనశ్రీ వర్మల మధ్య అభిప్రాయభేదాలు రావడంతో ఈ జంట విడాకుల బాట పట్టారు.వీరి విడాకులపై తొలుత పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. మొదట చాహల్ తన భార్య ధనశ్రీతో ఉన్న ఫొటోలన్నింటినీ తొలగించాడు. ధనశ్రీ కూడా చాహల్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేసింది. అంతకు ముందు ధనశ్రీ వర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరు నుంచి భర్త పేరుని తొలగించింది. దీంతో అప్పటి నుంచి వీరి విడాకుల గురించి పుకార్లు చేశాయి.ఇప్పుడు ఇద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో వీరు విడాకులు తీసుకోనున్నట్లు ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి తగ్గట్టుగానే వీరు విడాకులు తీసుకున్నారు.తమ విడాకుల గురించి ఈ జంట అధికారికంగా ప్రకటించారు. ధనశ్రీ వర్మతో విడిపోయిన తర్వాత చాహల్ తనిష్క కపూర్‌తో రిలేషన్ మెయిన్‌టైన్ చేస్తున్నారు. దీనిలో భాగంగానే ఇండియా, న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌కు ఆమెను తీసుకువచ్చాడని తెలుస్తోంది. మరి ఈ ప్రచారంపై చాహల్ ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి.

# టోర్నీ వారిదే.. ప్రజంటేషన్ కూ దూరం.. పాక్ కు ఏడుపే తక్కువ..




దాదాపు 30 ఏళ్ల తర్వాత స్వదేశంలో ఒక ఐసీసీ టోర్నీ నిర్వహించామన్న సంతోషం లేదు.. తమ దేశంలో ఇక ఏ జట్టయినా పర్యటించవచ్చు.. అన్న ఉత్సాహమూ లేదు.. పాకిస్థాన్ జట్టుకు మిగిలిందంతా కేవలం ఒక ఏడుపే.. తాజాగా ముగిసిన చాంపియన్స్ ట్రోఫీ ప్రజంటేషన్ కు ఆతిథ్య దేశం అయినప్పటికీ ఆ దేశం నుంచి ఒక్క ప్రతినిధి కూడా వెళ్లింది లేదు. దీన్నంతటినీ చూసి అసలు పాకిస్థాన్ చాంపియన్స్ ట్రోఫీని హోస్ట్ చేసిందా లేదా? అనే సందేహం వ్యక్తం అవుతోంది.భారత్ విజేతగా నిలిచిన చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్ మ్యాచ్, ప్రజంటేషన్ కూడా దుబాయ్ లోనే జరిగిన సంగతి తెలిసిందే. అయితే, అధికారికంగా టోర్నీ పాకిస్థాన్ లోనే జరిగినందున ఆ దేశం నుంచి ప్రైజ్ ప్రజంటేషన్ కు ఎవరో ఒకరు రావాలి. కానీ, ఆతిథ్య పాక్ నుంచి ఏ ఒక్క ప్రతినిధి కూడా కనిపించలేదు. దీంతో విస్మయం వ్యక్తమవుతోంది.సహజంగా ఏదైనా పెద్ద టోర్నీ జరిగితే అది ఆ దేశానికి గర్వకారణం. ప్రపంచ కప్ లాంటి వాటి ముగింపునకు అయితే దేశ అధ్యక్షులు హాజరవుతుంటారు. కానీ, చాంపియన్స్ ట్రోఫీ ప్రజంటేషన్ కు మాత్రం పాకిస్థాన్ ప్రతినిధులు వ్యక్తిగత కారణాలతో గైర్హాజరైనట్లు సమాచారం.బోర్డు చైర్మన్ కూ వీలులేదా?పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మోసిన్ నక్వీ కూడా చాంపియన్స్ ట్రోఫీ ప్రజంటేషన్ కు రాలేదు. కారణం.. ఆయన పార్లమెంటు సమావేశాలకు హాజరు కావాల్సి ఉండడమేనట. ఇంకా విచిత్రం ఏమంటే పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ అహ్మద్ దుబాయ్ లోనే ఉన్నా రాలేదట. దీంతో పీసీబీ తీరుపై మాజీ పేస్ బౌలర్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు.పాకిస్థాన్ ఆతిథ్య దేశమే అయినా చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తో మ్యాచ్ కోసం దుబాయ్ వచ్చింది. గ్రూప్ దశలో వరుసగా రెండు మ్యాచ్ లు ఓడి అందరికంటే ముందే టోర్నీ నుంచి ఔట్ అయింది. దీంతోనే పాక్ లో చాలామంది అభిమానులకు ఆనందం ఆవిరైంది. దీనికితోడు భారత జట్టు అజేయంగా కప్ కొట్టింది.వాస్తవానికి టీమ్ ఇండియా సెమీఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడితే ఫైనల్ లాహోర్ లో జరిగేది. కానీ, మన జట్టు ఫైనల్ చేరడంతో ఫైనల్ కూడా దుబాయ్ లోనే నిర్వహించారు. దీంతో పాక్ కు ఫైనల్ నిర్వహణ ఆశ కూడా లేకపోయింది. ఆపై టీమ్ ఇండియా విజేతగా నిలవడంతో మన జట్టుకు కప్పు అందించడం ఇష్టం లేక పాక్ బోర్డు నుంచి ఒక్కరూ ఆ వేడుకలో పాల్గొనలేదనే అభిప్రాయం వినిపిస్తోంది.కప్ ప్రదానంలో పోడియం మీదకు వవరిని ఆహ్వానించాలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్ణయిస్తుంది. పీసీబీ సీవోవో సమైర్ దుబాయ్ లోనే ఉన్నప్పటికీ ఆయనకు ఆహ్వానం దక్కలేదని సమాచారం. ఐసీసీకి, సమైర్ కు సరైన సమాచారం లేదని, అందుకే ఇలా జరిగిందనే కథనాలు వస్తున్నాయి. ప్రజంటేషన్ లో ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవజిత్ సైకియా, ట్వోజ్ పాల్గొన్నారు.

# ఒక ఆట ఆడుకొంటున్నారు..

న్యూఢిల్లీ, మార్చి 10: దుబాయి వేదికగా జరిగిన చాంపియన్స్ ట్రోఫీ – 2025 విజేతగా రోహిత్ శర్మ సారథ్యంలోని భారత్ జట్టు విజయం సాధించింది. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ బాడీపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షమా మహమ్మద్.. ఈ విజయంపై సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. చారిత్రాత్మక విజయంపై రోహిత్‌తోపాటు అతని బృందాన్ని షమా అభినందనలు తెలిపారు. ఈ ట్రోఫీ గెలుపొందడంలో భారత్ జట్టు అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా భారత్ జట్టుపై ప్రశంసల జల్లు కురిపించారు. అయితే ఇటీవల భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ బాడీతోపాటు ఆయన ఫిట్‌నెస్‌పై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.మరి ముఖ్యంగా రోహిత్ శర్మపై కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షమా మహమ్మద్ చేసిన విమర్శలు పెద్ద దుమారాన్ని రేపాయి. ఇంకా చెప్పాలంటే.. రోహిత్ బాడీ షేమింగ్‌ను లక్ష్యంగా చేస్తుకొని .. షమా మహమ్మద్ తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ



సాధించడం ద్వారా రోహిత్ శర్మ అందరి నోళ్లు మూయించినట్లు అయింది. మరి ముఖ్యంగా ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షమా మహ్మమద్‌ను పరోక్షంగా జవాబు చెప్పినట్లు అయింది. అదేవిధంగా విజయంలో కీలక పాత్ర పోషించి 76 పరుగులు చేసిన రోహిత్ శర్మకు హ్యాట్స్ ఆఫ్ చెప్పింది.ఇకమిడిల్ ఓవర్లలో మ్యాచ్‌ని నిలబెట్టిన శ్రేయాస్ అయ్యర్,కేఎల్ రాహుల్‌ని ఆమె అభినందించింది.ఇటీవల రోహిత్ శర్మ ఓ స్పోర్ట్స్ మ్యాన్ ఇంత ఫ్యాట్‌గా ఉంటాడా! ఆయన బరువు తగ్గాల్సిన అవసరం ఉంది! టీమిండియా కెప్టెన్లలో అత్యంత ఆకట్టుకోలేకపోయినా కెప్టెన్ రోహిత్ శర్మనే" అంటూ ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ స్టేజ్ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై షమా మహమ్మద్ బాడీ షేమింగ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ షమా మహమ్మద్ వ్యాఖలపై బీజేపీ స్పందించింది. ఆమెను లక్ష్యంగా చేసుకునొ సోషల్ మీడియలో పోస్టులు పెట్టింది. అలాగే బీసీసీఐ సైతం స్పందించింది. ఇక రోహిత్ శర్మపై గతంలో అలా.. తాజా విజయం అనంతరం షమా మహమ్మద్ ఇలా స్పందించడంతో.. నెటిజన్లు తమదైన శైలిలో ఆమెపై ట్రోలింగ్‌కు తెర తీశారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షమా మహమ్మద్‌ను నెటిజన్లు ఓ ఆట ఆడుకొంటున్నారు.

దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్స్‌లో టీమిండియా తన సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌ను 251 పరుగులకే టీమిండియా బౌలర్లు కట్టడి చేశారు.

# నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

దేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా ఒత్తిడికి లోనవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ నిర్ణయాలు సహా పలు అంశాల నేపథ్యంలో పసిడి రేట్లలో మార్పు వస్తుంది. ఈ నేపథ్యంలో నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.భారతదేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కానీ వెండి ధరలు మాత్రం కొంత స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నిర్ణయాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా అమెరికా డాలర్ విలువ పెరగడం, వడ్డీ రేట్ల మార్పు వంటి అంశాలపై ఆధారపడి



ఉంటుంది. ఈ నేపథ్యంలో నేడు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఈరోజు గోల్డ్ రేట్లు..బంగారం, వెండి ధరలు ప్రతి రోజు కూడా మారుతుంటాయి. గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ప్రస్తుతం 2025 మార్చి 10న తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,770కు 80,390గా ఉంది.

# కుల్దీప్‌ను మళ్లీ తిట్టిన కోహ్లీ.. మ్యాచ్ అయ్యాక కూడా..



టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మరోసారి కల నెరవేర్చుకున్నాడు. ఐసీసీ ట్రోఫీ విన్నింగ్ టీమ్‌లో భాగమవ్వాలని అనుకున్న చైనామన్ బౌలర్.. ఏడాది గ్యాప్‌లో తన డ్రీమ్‌ను రెండోసారి నిజం చేసుకున్నాడు. టీ20 వరల్డ్ కప్–2024 గెలిచిన భారత జట్టులో భాగమైన కుల్దీప్.. తాజాగా చాంపియన్స్ ట్రోఫీ–2025ని కైవసం చేసుకున్న టీమిండియా తుదిజట్టులోనూ కీలక పాత్ర పోషించాడు. అయితే ఇంత చేసినా అతడికి తిట్లు మాత్రం తప్పడం లేదు. అసలు కుల్దీప్‌కు ఈ పరిస్థితి రావడానికి కారణమేంటి అనేది ఇప్పుడు చూద్దాం..త్రో అందుకోలేక..చాంపియన్స్ ట్రోఫీ–2025లో కుల్దీప్ పెద్దగా రాణించలేదు. వికెట్లు తీయకపోగా భారీగా పరుగులు సమర్పించుకొని టీమ్‌కు భారమయ్యాడు. అయినా అతడి టాలెంట్, అనుభవంపై నమ్మకం ఉంచిన రోహిత్.. కివీస్‌తో ఫైనల్ మ్యాచ్‌లోనూ ఆడించాడు. కసి మీదున్న కుల్దీప్.. టైటిల్ ఫైట్‌లో 2 కీలక వికెట్లతో చెలరేగాడు. అయితే ఎప్పటిలాగే ఫీల్డింగ్ మిస్టేక్స్‌తో మళ్లీ హిట్‌మ్యాన్‌కు దొరికిపోయాడు. తన బౌలింగ్‌లో విరాట్ కోహ్లీ వేసిన త్రోను అందుకోలేక తిట్లు తిన్నాడు.ఆ మాత్రం తెలియదా..కుల్దీప్ బౌలింగ్‌లో టామ్ లాథమ్ ఆఫ్ సైడ్ కొట్టిన బంతిని కోహ్లీ వెంటనే అందుకున్నాడు. నాన్ స్ట్రయికర్ ఎండ్‌కు విసిరాడు కింగ్. కానీ వికెట్లకు దూరంగా ఉన్న కుల్దీప్.. బంతిని అందుకోకుండా దూరం నుంచి చూస్తూ ఉండిపోయాడు. అతడు గనుక స్టంప్స్ దగ్గరకు వచ్చి బాల్‌ను పిక్ చేసుకొని కొట్టేసి ఉంటే లాథమ్ రనౌట్ అయ్యేవాడు. కానీ కుల్దీప్ నిర్లక్ష్యంతో బతికిపోయాడు. ఇది చూసిన రోహిత్, కోహ్లీ సీరియస్ అయ్యారు.ఎందుకు పట్టుకోలేదు..బంతిని ఎందుకు పట్టుకోలేదంటూ కుల్దీప్ వైపు చూస్తూ విరాట్ ఏదో అన్నాడు. ఆ వీడియో చూస్తే బూతులు తిడుతున్నట్లే ఉందని నెటిజన్స్ అంటున్నారు. కుల్దీప్ తప్పిదం చూసిన గంభీర్ కూడా అలా మిస్ అయ్యిందేంటి అనేలా ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. రోహిత్ అయితే ఏం చెప్పాలో తెలియక తల మీద చేతులు పెట్టుకొని సైలెంట్ అయిపోయాడు. కాగా, సెమీస్‌లో ఆసీస్‌తో మ్యాచ్‌లోనూ కుల్దీప్ ఇలాగే బంతిని అందుకోకుండా దూరం నుంచి తమాషా చూడటంతో రోహిత్–కోహ్లీ ఇద్దరూ బూతుల దండకం అందుకున్నారు. ఇకపోతే, మ్యాచ్ టైమ్‌లో తిట్టుకున్నా కప్పు గెలిచాక కుల్దీప్‌ను రోహిత్–విరాట్ హగ్ చేసుకున్నారు. అతడితో కలిసి సంబురాలు చేసుకున్నారు.

# పాక్ కెప్టెన్ ఒళ్లు బలిసిన వ్యాఖ్యలు.. లెజెండ్ అని చూడకుండా..

భారత్ పేరు చెబితే భగ్గుమనే పాకిస్థాన్.. ఎప్పుడూ మన మీద పడి ఏడుస్తూ ఉంటుంది. టీమిండియా ఏం చేసినా విమర్శలు చేయడం వాళ్లకు పరిపాటిగా మారింది. భారత జట్టుతో పాటు ఆటగాళ్లు, కామెంటేటర్లు.. ఆఖరికి సీనియర్ క్రికెటర్లను కూడా పాక్ వదలడం లేదు. తాజాగా లెజెండ్ సునీల్ గవాస్కర్‌ను టార్గెట్




చేసుకొని విమర్శలకు దిగాడో పాక్ మాజీ కెప్టెన్. గవాస్కర్‌పై అతడు ఒళ్లుబలిసే వ్యాఖ్యలు చేశాడు. ఈ వివాదం గురించి మరింతగా తెలుసుకుందాం..మీ వల్ల కాదుచాంపియన్స్ ట్రోఫీ–2025కి ఆతిథ్యం ఇచ్చిన పాకిస్థాన్ వరుస ఓటములతో గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. భారత్‌తో పాటు ఇతర జట్ల చేతుల్లో చిత్తుగా ఓడింది. దీంతో గవాస్కర్ ఆ టీమ్ పరువు తీశాడు. ఇండియా–బీ జట్టు మీద కూడా రిజ్వాన్ సేన గెలవలేదన్నాడు. ఈ వ్యాఖ్యలపై పాక్ మాజీ కెప్టెన్ ఇంజమాముల్ హక్ సీరియస్ అయ్యాడు. గవాస్కర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.
ఊరుకునేది లేదు'భారత్ బాగా ఆడింది. వాళ్లు మ్యాచ్ గెలిచారు. అంతవరకు ఓకే. కానీ గవాస్కర్ అలా మాట్లాడాల్సింది కాదు. ఆయన ఒకసారి రికార్డులు చూసుకోవాలి. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడకుండా తప్పించుకునేందుకు ఆయన షార్జాకు పారిపోవడం మర్చిపోయారా.. గవాస్కర్ మా కంటే సీనియర్. కాబట్టి ఆయనకు రెస్పెక్ట్ ఇస్తాం. అంతమాత్రాన ఇలా మాట్లాడితే ఊరుకోం' అని ఇంజమామ్ చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ విన్న నెటిజన్స్.. గవాస్కర్‌ను అన్ని మాటలు అంటావా అని ఇంజమామ్ మీద సీరియస్ అవుతున్నారు. భారత బీ టీమ్ కాదు, సీ టీమ్ చేతుల్లోనూ పాక్ ఓడుతుందని కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి చిల్లర వేషాలు మానుకోవాలని సూచిస్తున్నారు. గవాస్కర్ ముందు మీరెంత అని దుయ్యబడుతున్నారు.

# ఐపీఎల్‌కు కేంద్రం షాక్.. క్యాష్ రిచ్ లీగ్‌లో అవి బంద్



చాంపియన్స్ ట్రోఫీ–2025 ఎట్టకేలకు ముగిసింది. 3 వారాల పాటు అందర్నీ అలరించిన మెగా టోర్నీ భారత్–న్యూజిలాండ్ మధ్య జరిగిన సండే ఫైట్‌తో కంప్లీట్ అయింది. దీంతో ఇక అందరి ఫోకస్ క్రమంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ వైపు మళ్లుతోంది. ఇప్పటికే అన్ని జట్లు నయా సీజన్ కోసం ప్రిపరేషన్స్ స్టార్ట్ చేశాయి. ఈ తరుణంలో క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులకు బడా షాక్ తగిలింది. దాని గురించి మరింతగా తెలుసుకుందాం..ఆ యాడ్స్‌పై బ్యాన్ఐపీఎల్‌కు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. క్యాష్ రిచ్ లీగ్ మ్యాచుల ప్రసారం సమయంలో వచ్చే పొగాకు, మద్యం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద బ్యాన్ విధించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐపీఎల్ చైర్‌పర్సన్‌కు లేఖ రాసింది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ. సరోగసీ యాడ్స్‌ను కూడా టెలికాస్ట్ చేయొద్దని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్‌కు రాసిన లేఖలో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ అతుల్ గోయల్ స్పష్టం చేశారు.బోర్డు ఏం చేస్తుందో..బీసీసీఐ నిర్వహించే టోర్నమెంట్లు, బోర్డుకు సంబంధించిన స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్లలో టొబాకో, ఆల్కహాల్, సరోగసీకి సంబంధించిన యాడ్స్‌ను ప్రదర్శించొద్దని కేంద్రం పేర్కొంది. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లతో పాటు కామెంటేటర్లు కూడా అలాంటి ప్రొడక్ట్స్‌ను ప్రమోట్ చేయకుండా అడ్డుకోవాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. క్రికెటర్లు యూత్‌కు రోల్ మోడల్స్ అని తెలిపింది. దేశంలో అతిపెద్ద క్రీడా సంబురమైన ఐపీఎల్ మీద సామాజిక బాధ్యత ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. పొగాకు, ఆల్కహాల్ ఉత్పత్తుల యాడ్స్ మీద బ్యాన్ విధించాలని రిక్వెస్ట్ చేసింది. కాగా, మార్చి 22 నుంచి ఐపీఎల్ కొత్త సీజన్ షురూ కానుంది. భారీ ఆదాయం సమకూర్చే పైతరహా యాడ్స్‌ను వద్దనుకుంటే బోర్డుకు నష్టం వాటిల్లే చాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర లేఖపై క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# కోర్టు బోనెక్కబోతున్న బాలీవుడ్ స్టార్స్



రోల్ మోడల్స్ గా ఉండాల్సిన సినీ తారలు... రూల్స్ బ్రేక్ చేస్తున్నారు. దేశంలో యథేచ్ఛగా సాగుతున్న పాన్ గుట్కా మసాలా వినియోగంపై అవగాహన కల్పించాల్సింది పోయి.... అమాయక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కేవలం డబ్బుల కోసం బాధ్యతను మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పైగా కాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలని చెప్పాల్సిన బడా స్టార్లు.... ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకోవడంపై ఆవేదన చెందిన జైపూర్ నివాసి యోగేంద్ర సింగ్ బడియాల్ కోర్టులో పిటిషన్ వేశాడు. దీంతో బాలీవుడ్? హీరోలకు బిగ్ షాక్ తగిలింది. అజయ్ దేవగన్ లకు న్యాయస్థానం లీగల్ నోటీసులు జారీ చేసింది. నిషేధిత, అనారోగ్యం కలిగించే పాన్ మసాలాకు మద్దతుగా ప్రచారం చేసిన ఈ ముగ్గురు హీరోలు విచారణకు హాజరు కావాలని స్పష్టమైన అదేశాలు జారీ చేసింది. లేకపోతే కఠిన చర్యలు తప్పవని కోర్టు వార్నింగ్ ఇవ్వడం బీ టౌన్ లో కలకలం రేపుతోంది. మార్చి 19వ తేదీన జరిగే కోర్టు విచారణకు హాజరు కావాలని సూచించింది. గుట్కా లో కుంకుమపువ్వు వినియోగిస్తున్నట్లు ముగ్గురు హీరోలు అడ్వర్టైజ్‌మెంట్ లో చెప్పడంతో బడియాల్ కోర్టు ను ఆశ్రయించాడు. కుంకుమ పువ్వు ధర కిలో దాదాపు నాలుగు లక్షల దాకా ఉంటుందని... అలాంటిది ఐదు రూపాయాలకు లభించే మసాలా యాడ్ లో ఎలా ఇస్తున్నారని ఫిర్యాదులో ప్రశ్నించాడు. ఇలా ప్రజలను మభ్య పెట్టేలా యాడ్స్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొగాకు ఉత్పత్తులకు స్టార్ హీరోలు ఇలా ప్రచారం చేయడం వల్ల అమాయ ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని సూచించాడు. విచారణ చేపట్టిన వినియోగదారుల ఫోరం చైర్మన్ గైర్సిలాల్ మీనా, సభ్యురాలు హేమలత అగర్వాల్ పాన్ మసాలా నోటీసులు జారీ చేశారు.

# చిరంజీవి మూవీ ప్లేస్ లో పవన్ సినిమా



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహరవీరమల్లు' సినిమా విడుదలతేదీ మరోసారి వాయిదా పడబోతోంది. ఈ విషయాన్ని ఇంకా నిర్మాత ఎం. దయాకర్ రావు అధికారికంగా ప్రకటించలేదు కానీ ఫిల్మ్ నగర్ లో ఈ వార్త విశేషంగా చక్కర్లు కొడుతోంది. బ్రిటీషర్స్, మొగలాయి చక్రవర్తుల కాలానికి సంబంధించిన చారిత్రక కథతో ఎ.ఎం. రత్నం సమర్పణలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ తొలి భాగం దాదాపు పూర్తయ్యింది. అయితే పవన్ కళ్యాణ్ పై ఓ కీలక ఘట్టాన్ని రాజస్థాన్ లో చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. దానికి పవన్ కళ్యాణ్ డేట్స్ ఇవ్వలేకపోవడంతో అనివార్యంగా ఈ సినిమా విడుదలను వాయిదా వేయబోతున్నారని సమాచారం. ఆ ఎపిసోడ్ లేకుండానే సినిమాను విడుదల చేయాలని కూడా మేకర్స్ భావించారట. అయితే... అత్యంత కీలకమైన ఆ ఘట్టం లేకుండా విడుదల చేస్తే... అభిమానులు నిరాశ పడే ఆస్కారం ఉందని భావించి, దానికంటే విడుదలను వాయిదా వేయడమే బెటర్ అని అనుకున్నారట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా దాదాపుగా పూర్తి చేసిన బృందం ఈ చిత్రాన్ని ఇప్పుడు ముందు అనుకున్న మార్చి 28న కాకుండా మే 9న విడుదల చేస్తుందట. ఒకరికి మోదం... ఒకరికి ఖేదం! నిజానికి కొంతకాలంగా 'హరిహర వీరమల్లు' సినిమా మార్చి 28న రాకపోవచ్చుననే ప్రచారం జరుగుతోంది. అందుకే ఆ తేదీలలో నితిన్ 'రాబిన్ హుడ్' సంగీత్ శోభన్ 'మ్యాడ్ స్క్వేర్' మూవీస్ ను ఆ చిత్రాల నిర్మాతలు విడుదల చేయడానికి సిద్ధపడ్డారని తెలిసింది. కానీ మొన్నటి వరకూ 'హరిహర వీరమల్లు' చిత్ర సమర్పకులు ఎ.ఎం. రత్నం మార్చి 28న తమ చిత్రం వస్తుందనే పోస్టర్స్ ద్వారా తెలిపారు. మార్చి చివరి వారంతో ఈ రెండు తెలుగు సినిమాలతో పాటు మోహన్ లాల్, పృథ్వీరాజ్ మలయాళ చిత్రం 'ఎంపరాన్', విక్రమ్ తమిళ చిత్రం 'వీరధీర శూరన్2' కూడా తెలుగులో డబ్ అయ్యి విడుదల కాబోతున్నాయి. ఇప్పుడు 'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడిందని తెలియడంతో వీరందరూ హ్యాపీ. మరిన్ని సినిమా వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి అయితే... 'హరిహర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కాబోతోందనే వార్తలలో నిజం ఉంటే మాత్రం... ఇప్పటికే ఆ డేట్ ను బ్లాక్ చేసుకున్న ఇద్దరు నిర్మాతలు కాస్తంత ఇబ్బంది పడాల్సిందే. సంక్రాంతి బరిలోకి 'విశ్వంభర' దిగాల్సిన మెగాస్టార్ చిరంజీవి తన కొడుకు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'కు దారి ఇచ్చి... తన చిత్రాన్ని వాయిదా వేసుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో 'విశ్వంభర' మేకర్స్ తమ చిత్రాన్ని మే9 కి వాయిదా వేశారు. ఎందుకంటే మే 9 చిరంజీవి కలిసొచ్చిన రోజు. ఆయన నటించిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలు అదే తేదీన విడుదల అయ్యి, ఘన విజయాలను సొంతం చేసుకున్నాయి. అయితే... ఇప్పుడు తమ్ముడు పవన్ కళ్యాణ్ కోసం చిరంజీవి ఏర్పడింది.

# 18 యేళ్ళ తర్వాత



ఒకప్పుడు షాహిద్ కపూర్ కరీనా కపూర్ అంటే బాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఉండేది. వారు కలిసి నటించిన పలు చిత్రాలు మంచి విజయాన్ని కూడా అందుకున్నాయి. "చుప్ చుప్ కే, ఫిదా, 36 చైనా టౌన్" చిత్రాలలో నటించిన వీరు చివరగా 'జబ్ వియ్ మెట్' జంట కట్టారు. ఆ సినిమా 2007లో జనం ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని చూసి చాలామంది త్వరలో షాహిద్, కరీనా పెళ్ళి చేసుకుంటారని భావించారు. వీళ్ళు కూడా కలిసి పలు కార్యక్రమాలకు హాజరు కావడం, సినిమా వేడుకల్లో పాల్గొనడం చేశారు. దాంతో వీరి మధ్య బలమైన ప్రేమ బంధం ఉందని, అది వివాహానికి ఖచ్చితంగా దారితీస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఏం జరిగిందో ఏమో... కరీనా కపూర్, షాహిద్ కపూర్ మధ్య దూరం పెరిగింది. 'జబ్ వియ్ మెట్' తర్వాత మళ్ళీ కలిసి నటించలేదు. కరీనా... అప్పటికే పెళ్ళై, విడాకులు తీసుకున్న సైఫ్ అలీ ఖాన్ ను 2012లో పెళ్ళి చేసుకుంది. షాహిద్ కపూర్ 2015లో మీరా రాజ్ పుత్ ను పెళ్ళాడాడు. ఇక అప్పటి నుండి ఎవరికి కెరీర్ వారు కొనసాగిస్తున్నారు. లవ్ బ్రేకప్ జరిగిన తర్వాత ఇటు కరీనా కపూర్, అటు షాహిద్ కపూర్ ఇద్దరూ కలిసి ఏనాడు, ఏ వేదిక పంచుకోలేదు. కనీసం సినిమా రంగానికి చెందిన ఫంక్షన్స్ లోనూ కలిసి ఒక్క ఫోటో కూడా దిగలేదు. అలాంటి వీరిద్దరూ దాదాపు 18 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఐఫా వేడుకలో కలిసి స్టేజ్ షేర్ చేసుకున్నారు. వీరిద్దరి చేతుల మీదగా నిర్వాహకులకు కొన్ని అవార్డులను ఇవ్వడానికి స్టేజ్ పైకి పిలిచారు. ఆ సమయంలో ఒకరితో ఒకరు మాట్లాడుకుండా, ఎడమొఖం పెడముఖంగా వ్యవహరించారు. చెరొక దిక్కు చూస్తుండిపోయారు. అస్సలు పరిచయమే లేని వ్యక్తుల్లా వ్యవహరించారు. చివరకు కరీనా కపూర్ చొరవ తీసుకుని, షాహిద్ భుజాన్ని తట్టి అతన్ని పలకరించింది. ఓ విషయమై ఆరా తీసింది. దాంతో షాహిద్ ముఖం వెయ్యి వాల్ట్స్ బల్బులా వెలిగిపోయింది. ఆమెకు నవ్వుతూ బదులిచ్చాడు. కరీనా కపూర్ కూడా తరచి తరచి అతన్ని ప్రశ్నలు వేసి జవాబును రాబట్టింది. ఈ వీడియోను చూసిన లేకుండా ఉంది.

# నందినీ రెడ్డితో సమంత మరోసారి...




స్టార్ హీరోయిన్ సమంత లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి ది హిట్ కాంబినేషన్. కృష్ణవంశీ పాటు పలువురి దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేసిన నందినీ రెడ్డి ఆ తర్వాత దర్శకురాలిగా మారి పలు విజయవంతమైన చిత్రాలను రూపొందించారు. 'అలా మొదలైంది'తో దర్శకురాలిగా కెరీర్ ప్రారంభించిన నందినీ రెడ్డి స్టార్స్ వెనక పడుకుండా, కథకు ప్రాధాన్యమిచ్చి సినిమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సిద్ధార్థ్, సమంత జంటగా గతంలో 'జబర్ దస్త్' మూవీని తెరకెక్కించారు నందినీరెడ్డి. ఆ సినిమా పెద్దంతగా ఆడలేదు. అయితే ఆ తర్వాత వచ్చిన 'ఓ బేబీ' ఘన విజయం సాధించింది. అంతేకాదు... నటీమణులు లక్ష్మీ సమంతలకు, నాగశౌర్య తేజ సజ్జా రావు రమేశ్ లకు మంచి పేరునూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు మరోసారి సమంత నాయికగా తానో సినిమా చేయబోతున్నానని నందినీ రెడ్డి తెలిపింది. నాగచైతన్య నుండి విడిపోయిన తర్వాత కొంతకాలం ఆరోగ్యంపై దృష్టిపెట్టిన సమంత నిదానంగా కోలుకుంది. వెబ్ సీరిస్ లతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటూనే సొంత నిర్మాణ సంస్థనూ స్థాపించింది. తన సొంతబ్యానర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను సమంత నిర్మిస్తోంది. ఇవాళ మహిళలకు చిత్రసీమలో తగిన ప్రాధాన్యం లేదనేది వాస్తవం. అలానే వేతనాల విషయంలోనూ ఎంతో వ్యత్యాసం ఉంది. ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా సమంత తన సొంత చిత్రంలో అందరికీ సమానవేతం, గౌరవం అందిస్తోందని నందినీ రెడ్డి తెలిపింది. ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓ సినిమా చేయబోతున్నానని వెల్లడించింది. అయితే అది సమంత ఓన్ బ్యానర్ లో ఉంటుందా? లేకపోతే... వేరే నిర్మాణ సంస్థ వీరితో మూవీ చేస్తుందా? అనేది తెలియాల్సి ఉంది.

## జపాన్ లో కలెక్షన్స్ పరంగా టాప్ 5 ఇండియన్ మూవీస్ ఏవి? 'దేవర' బీట్ చేయగలదా ?




తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెబుతూ.. టాలీవుడ్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రభాస్ నటించిన బాహుబలితో విదేశాల్లో తెలుగు సినిమాలకు అదిరిపోయే మార్కెట్ క్రియేట్ చేయగలిగారు జక్కన్న. ప్రస్తుతం మన ఇండియన్ సినిమాలకు విదేశాల్లో ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ముఖ్యంగా జపాన్ లో మన సినిమాలకు బ్రహ్మరథం పడుతుంటారు. ముందుగా జపాన్‌లో రజనీకాంత్‌కు ఊహించని క్రేజ్ ఉంది. 1995 సంవత్సరంలో ముత్తు రిలీజై ప్రభంజనం కొనసాగించింది. ముత్తు సినిమా కలెక్షన్ల వర్షం కురిపించింది. అప్పటి నుంచి రజనీకి విశేషమైన అభిమానగణం అక్కడ ఏర్పాటైంది. రజనీకాంత్ సినిమా రిలీజైందంటే.. అక్కడ కూడా ఖచ్చితంగా హడావిడి ఉంటుంది. ఆ తర్వాత బాలీవుడ్ హీరోలు బాగా పాపులర్ అయ్యారు. ఇక బాహుబలి తర్వాత నుంచి టాలీవుడ్ హీరోలవంతు వచ్చింది. ఎంట్రీ ఇవ్వడమే లేట్ అన్నట్టు నాటి నుంచి తెలుగు హీరోలు అక్కడ కలెక్షన్స్ ని కుమ్మేస్తున్నారు. ప్రస్తుతం జపాన్ లో అత్యధిక వసూళ్లను రాబట్టిన టాప్ 5 ఇండియన్ సినిమాల లిస్ట్ పరిశీలిస్తే.. ఆర్ఆర్ఆర్ 2400 మిలియన్ల జపనీస్ డాలర్స్ ని కలెక్ట్ చేసి నెంబర్ 1 స్థానంలో ఉంది. ఆ తర్వాత 305 మిలియన్ డాలర్లతో బాహుబలి2 రెండవ స్థానంలో ఉంది. 131 మిలియన్ డాలర్లతో మగధీర మూడవ స్థానం, 130 మిలియన్ డాలర్లతో మగధీర చిత్రం 4వ స్థానం.. 75 మిలియన్ డాలర్లతో బాహుబలి 5వ స్థానంలో ఉన్నాయి. సినిమాతో జపాన్ లో రామ్ చరణ్, ఎన్టీఆర్ లకు భారీ క్రేజ్ ఏర్పడింది. రీసెంట్ గానే ఆయన నటించిన రంగస్థలం సినిమా రిలీజ్ అయ్యి 40 మిలియన్ డాలర్లు కలెక్షన్స్ రాబట్టింది. దాంతో ఇప్పుడు ఎన్టీఆర్ కూడా తన 'దేవర' చిత్రాన్ని జపాన్ లో విడుదల చేయడానికి రెడీ అయ్యారు. ఈ నెల 28న దేవర సినిమాను జపాన్ లో రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఎన్టీఆర్ సైతం పలు జపాన్ టీవీ చానెల్స్ కి ఇంటర్వ్యూస్ కూడా ఇస్తున్నారు. మరి దేవర చిత్రంతో ఎన్టీఆర్ ఆ రేంజ్ కలెక్షన్స్ సాధిస్తారా.. ఆ సినిమాలను బీట్ చేసి టాప్ లో నిలబడతారా అన్నది చూడాలి. ఇక తెలుగులో దేవర చిత్రం రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఆ చిత్రం.. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. అలానే ఎన్టీఆర్ చేతిలో ప్రస్తుతం భారీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. హృతిక్ రోషన్ తో కలిసి 'వార్ 2' మూవీలో నటిస్తున్నారు. ఇది బాలీవుడ్ డెబ్యూ కావడంతో ఎదురుచూస్తున్నారు.

## మళ్ళీ రిపీట్ అవుతున్న 'సీటీమార్' కాంబో



ప్రముఖ నిర్మాత శ్రీనివాస చిట్టూరి మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సమంత తో 'యూ టర్న్' మూవీని తెలుగులో పునర్ నిర్మించిన ఆయన ఆ తర్వాత 'సీటీమార్, వారియర్, కస్టడీ, స్కంద, నా సామిరంగ' వంటి చిత్రాలను నిర్మించారు. ఊర్వశీ రౌతేలా నాయికగా ఆయన నిర్మించిన 'బ్లాక్ రోజ్' విడుదల కావాల్సి ఉంది. ఇదిలా ఉంటే... తన 'సీటీమార్' కథానాయకుడు గోపీచంద్ తోనే శ్రీనివాస చిట్టూరి ఇప్పుడీ సినిమా తీస్తున్నారు. దీనికి పవన్ కుమార్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు 'ఘాజీ' జాతీయ స్థాయిలో గుర్తింపును, అవార్డును పొందిన సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. 'ఘాజీ' ఘన విజయం తర్వాత సంకల్ప్ రెడ్డి తెరకెక్కించిన 'అంతరిక్షం' హిందీ సినిమా 'ఐబి 71' ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఇప్పుడు గోపీచంద్, సంకల్ప రెడ్డి కాంబోలో భారీ స్థాయి హిస్టారికల్ ఎపిక్ మూవీని నిర్మించబోతున్నట్టు శ్రీనివాస చిట్టూరి తెలిపారు. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి మూవీ కోర్ టీమ్, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. గతంలో వాటర్ బ్యాక్ డ్రాప్ లో 'ఘాజీ'ని, స్పేస్ బ్యాక్ డ్రాప్ లో 'అంతరిక్షం'ను, స్కై బ్యాక్ డ్రాప్ లో 'ఐ.బి. 71' చిత్రాలను రూపొందించిన సంకల్ప్ రెడ్డి ఇప్పుడీ తాజా ప్రాజెక్ట్ లో ఫైర్ ఎలిమెంట్ ని క్రియేటివ్ గా ఎక్స్ ప్లోర్ చేయబోతున్నట్టు చెప్పారు. భారతీయ చరిత్రలోని కీలకమైన, మర్చిపోలేని ఓ సంఘటనను విజువల్ వండర్ గా ప్రజెంట్ చేయబోతున్నట్టు తెలిపారు. 7వ శతాబ్దంలో జరిగిన ఓ ప్రధానమైన, ఇంకా అన్వేషించబడని చారిత్రక సంఘటన ఆధారంతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోందని అన్నారు. భారతీయ వారసత్వం మర్చిపోయిన అధ్యాయానికి ఇది జీవం పోస్తుందని చెప్పారు. మణికంథన్ ఎస్ డీవోపీగా వర్క్ చేయబోతున్న ఈ సినిమాకు పృథ్వీ మాస్టర్ యాక్షన్ కొరియోగ్రాఫర్.

## పెళ్ళి రోజు సందర్భంగా భర్తకు గుండు!



నటి ఖుష్బూ బాలనటిగా కెరీర్ ప్రారంభించి, కథానాయికగా ఎదిగింది. ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తోంది. బహుభాషా నటిగా పేరు తెచ్చుకున్న ఖుష్బూకు తెలుగులోనే కాదు... తమిళంలోనూ ఎంతోమంది అభిమానులు ఉన్నారు. ఆమెపై విపరీతమైన ప్రేమను పెంచుకున్న తమిళ అభిమానులు ఏకంగా అప్పట్లో గుడి కూడా కట్టారు. నటిగా రాణిస్తున్న సమయంలోనే దర్శకుడు సుందర్ సి ని ఖుష్బూ ప్రేమ వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు. సామాజిక కార్యక్రమాలలోనూ బిజీగా ఉండే ఖుష్బూ రాజకీయ రంగప్రవేశం చేసి, ప్రత్యక్షరాజకీయాల్లోనూ పాల్గొంది. డీఎంకే పార్టీతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరింది. ప్రస్తుతం ఖుష్బూ బీజేపీలో ఉంది. ఆమె భర్త దర్శకుడు సుందర్ సినిమాలను తెరకెక్కిస్తూనే, కీలక పాత్రలూ పోషిస్తున్నారు. అలానే సొంత బ్యానర్ లో చిత్రాలను నిర్మిస్తున్నారు. ఓ పక్క సినిమాల్లో నటిస్తూ, పాలిటిక్స్ లో యాక్టివ్ గా ఉంటూ కూడా ఖుష్బూ ఈ సినిమా నిర్మాణ వ్యవహారాలను చక్కదిద్దుతూ ఉంటారు. ఆ మధ్య సుందర్ నిర్మించిన 'అరణ్మనై-4' వంద కోట్ల గ్రాస్ ను సాధించింది. తెలుగులోనూ 'బాక్' పేరుతో డబ్ అయ్యి, ఇక్కడ మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది సంక్రాంతి కానుకగా సుందర్ సి గతంలో తెరకెక్కించిన 'మదగజరాజా' విడుదలైంది. ఈ సినిమా కూడా పొంగల్ బరిలో తన సత్తాను చాటింది. ప్రస్తుతం సుందర్ సి. నయనతార నాయికగా 'మూకుత్తి అమ్మన్' మూవీకి సీక్వెల్ చేస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656